# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
15-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:28

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## మంగ్లీ కి ఏమైంది?

### తరచూ వివాదాల్లో గాయని

### తాజాగా ఆర్థిక వివాదాలతో పోలీస్ స్టేషన్ల చుట్టూ..



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** చాలామందికి ఇట్టే అవకాశాలు వస్తాయి. కానీ నిలబెట్టుకునేది కొందరు మాత్రమే. వచ్చిన అవకాశాలను నిలబెట్టుకొని కొంతమంది అభివృద్ధి సాధిస్తుంటారు. మరికొందరు చేజేతులా పోగొట్టుకుంటారు. ఈ జాబితాలో సింగర్ మంగ్లీ ముందుంటారు. వరుస వివాదాల్లో

2,3లో

## 21 సంవత్సరాలు ఏలుబడికి చెక్!

### ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా

### బిజెపికి అధికారం అప్పగింత

### బీహార్ రాజకీయాల్లో కొత్త అధ్యయనం



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** బీహార్ ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని గవర్నర్కు పంపించారు.



## రేపట్నుంచీ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే..

అందుకు364 మంది సభ్యుల మద్దతు కావాలి

అధికార ఎన్డీయే కూటమి ఎంపీలు 293 మందే

ప్రతిపక్షాల చీలికకు, కొందరు గైర్హాజరయ్యేలా

చేసేందుకు మోదీ శిబిరం యత్నిస్తున్నట్టు ఆరోపణలు

సంయుక్త కార్యాచరణకు నేడు ప్రతిపక్షాల భేటీ

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌కు సంబంధించిన బిల్లులను ఆమోదించేందుకు గురువారం నుంచి మూడు రోజుల పాటు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలయ్యేంతవరకూ ఈ నిర్ణయాన్ని పక్కన పెట్టాలని, 2011 జనగణన ప్రకారం డీలిమిటేషన్ చేయకూడదని ప్రతిపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో.. ప్రత్యేక సమావేశాలు సవ్యంగా జరిగే పరిస్థితులు కనపడట్లేదు.

నియోజకవర్గాల పునర్విభజనకు, మహిళా రిజర్వేషన్‌కూ ముడిపెట్టడంతో.. ఈ రెండింటినీ మోదీ ప్రభుత్వం ఏ విధంగా గట్టెక్కించగలదా అని పరిశీలకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. 2027 జనగణన తర్వాత

- మిగతా 3వ పేజీలో

## 850 లోక్‌సభ సీట్లు!



### రాష్ట్రాల్లో 815.. యూటీల్లో 35కు మించకుండా స్థానాలు

మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా లోక్‌సభ సీట్లు భారీగా పెంచేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన మూడు కీలక ముసాయిదా బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు పంపిణీ చేసింది. ఒకటి.. మహిళా కోటా అమలుకు వీలుగా లోక్‌సభ సీట్లను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 850కి పెంచే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు. పెరిగే 850 స్థానాల్లో 815 సీట్లు రాష్ట్రాల నుంచి, 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఉండేలా ఈ బిల్లులో ప్రతిపాదించారు.

2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన!

చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించడం,

లోక్‌సభ స్థానాలను పెంచడం కోసం 3 కీలక బిల్లులు

ముసాయిదా బిల్లులను సర్క్యులేట్ చేసిన ప్రభుత్వం

అన్ని రాష్ట్రాలకూ 50% సీట్ల పెంపు ప్రస్తావన లేదు

సుప్రీం న్యాయమూర్తి నేతృత్వంలో డీలిమిటేషన కమిషన

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**

రెండోది.. 2011 నాటి జనాభా గణాంకాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిపేందుకు వీలు కల్పించే బిల్లు. మూడోది.. శాసనసభలను కూడా కలిగి ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్ముకశ్మీర్, పుదుచ్చేరిల్లో కూడా 33% కోటా అమలుకు వీలు కల్పించే బిల్లు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు గురువారం నుంచి జరుగుతాయనగా.. సోమవారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం ఎంపీలకు ఈ బిల్లుల ముసాయిదాలను పంపిణీ చేసింది. డీలిమిటేషనలో భాగంగా ప్రతి రాష్ట్రంలోనూ 50% సీట్లు పెంచుతామని, ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని బీజేపీ నేతలు, మంత్రులు కొద్దిరోజులుగా విస్తృతంగా ప్రచారం చేశారుగానీ.. ఈ బిల్లుల్లో ఎక్కడా ఆ ప్రస్తావన లేదు. మహిళలకు

- మిగతా 2వ పేజీలో

## అనిల్ కుమార్ యాదవ్ వైసీపీలోనే ఉన్నారా?



పార్టీ కార్యక్రమాల్లో కనిపించని మాజీ మంత్రి

ఓటమి తర్వాత పూర్తిగా అజ్ఞాతంలో

వైయస్సార్ కాంగ్రెస్‌లో ఇదే చర్చ

మిగతా 2లో




## ఇక గ్రేటర్ విజయవాడ!

### ప్రభుత్వం కీలక నిర్ణయం

చుట్టుపక్కల 80 గ్రామాల వరకు విలీనం

రాజధానితో అనుసంధానం చేయడమే అసలు ఉద్దేశం

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ



### కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి

### కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు

### కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్

ఖమ్మం,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు.

## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

### ఇకనుంచి భారీగా జరిమానా విధింపు

### నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

### వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు

### 10 మంది కార్మికులు మృత్యువాత

**రాయపూర్,(క్రైమ్ మిర్రర్):** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు

మిగతా 2,3లో



## విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కొడాలి నాని

### తేల్చి చెప్పిన జగన్మోహన్ రెడ్డి

### పోటీ చేయడానికి నేతల విముఖత

### పార్టీ ఆవిర్భావం తర్వాత మూడుసార్లు ఓటమి

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారా? విజయవాడ పార్లమెంట్ స్థానానికి కొత్త అభ్యర్థిని బరిలో దించునున్నారా? రాజమండ్రి కొడాలి నానితో

మిగతా 2లో

## అమాంతం పెరిగిన రేవంత్ పరపతి!

### డి లిమిటేషన్ అంశంపై హైబ్రిడ్ మోడల్ తో తెలంగాణ

### మహిళా బిల్లును మద్దతిస్తూనే దక్షిణాది రాష్ట్రాల కోసం గట్టి ప్రయత్నం



**క్రైమ్ మిర్రర్, ఢిల్లీ బ్యూరో :** ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పరపతి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వద్ద పెరిగింది. ఆయన ప్రతిపాదనలకు ఎనలేని ప్రాధాన్యం లభిస్తోంది హై కమాండ్ వద్ద. మరోవైపు విపరీతమైన స్వేచ్ఛ ఇస్తోంది నాయకత్వం. ఒకవేళ కేరళలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే రేవంత్ గ్రాఫ్ కాంగ్రెస్ పార్టీలో అమాంతం పెరగనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ పార్టీ అనేకరకాల

మిగతా 2లో




# అమాంతం పెరిగిన రేవంత్ పరపతి!

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరాలు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ మోడల్ ఇప్పుడు హైలెట్ అవుతోంది. జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. కీలక ప్రతిపాదనలతో ఢిల్లీలో అడుగుపెట్టారు రేవంత్. దీంతో అందరిచూపు ఆయనపై పడింది.

**హస్తినకు రేవంత్..**

కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు డీలిమిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ తరుణంలో తెలంగాణ సీఎం రేవంత్ హైబ్రిడ్ మోడల్ తో ఢిల్లీలో అడుగుపెట్టారు. తన ప్రతిపాదనపై జాతీయస్థాయిలో చర్చ జరిగేలా చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయాన్ని అడ్డుకుంటూనే.. ఉత్తరాది ప్రయోజనాలను కాపాడేలా ఈ మోడల్ ఉండబోతోందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. రేవంత్ ప్రతిపాదించిన హైబ్రిడ్ మోడల్ వ్యూహాన్ని కాంగ్రెస్ పార్టీ తమ అధికారిక జాతీయ విధానం గా ప్రకటించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ల బిల్లును డి లిమిటేషన్ తో ముడి పెట్టడాన్ని ఇప్పటికే ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మహిళా రిజర్వేషన్లకు తాము సుముఖమేనని.. అయితే డిలివిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడం సరికాదని ఆ కూటమి నేతలు వాదిస్తున్నారు. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలు.. కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంటులో ప్రాతినిధ్యాన్ని కోల్పోవాల్సి రావడం పై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అత్యంత కఠినమైన వైఖరిని అవలంబిస్తున్నారు. డి లిమిటేషన్ వల్ల తమిళనాడు వంటి రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం తగ్గిపోతుందని.. దీనిని అనుమతించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేస్తున్నారు. అవసరం అనుకుంటే తమిళనాడు ను దిబ్బందిస్తామని హెచ్చరించడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గట్టి సంకేతాలు పంపారు. స్టాలిన్ లాంటి నేతల తీవ్ర నిరసనలు.. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ మోడల్ తో ఇండియా కూటమి పట్టు బిగిస్తోంది.

**కాంగ్రెస్ పార్టీని సేఫ్ జోన్ లో..**

అయితే ఇప్పటివరకు జాతీయ అంశాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ బిజెపి పై చేయి సాధించడం లేదు. కానీ ఇప్పుడు రేవంత్ హైబ్రిడ్ మోడల్ ను జాతీయస్థాయిలో ప్రచారం చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని ఈ వివాదంలో పరిష్కారం చూపుతున్న పార్టీగా నిలబెట్టే అవకాశం ఉంది. అటు మహిళా బిల్లుకు మద్దతు ఇస్తూనే.. ఇటు దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం పోరాడుతున్నామనే సందేశాన్ని ప్రజలకు పంపించడం కోసమే రేవంత్ ఇలా వ్యవహరిస్తున్నారని స్పష్టంగా అర్థం అవుతుంది. మొత్తానికి అయితే ఇప్పుడు జాతీయస్థాయిలో సైతం తెలంగాణ సీఎం రేవంత్ పరపతి అమాంతం పెరిగిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కొడాలి నాని

పోటీ చేయిస్తారా? పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. కొడాలి నాని అయితే గట్టి అభ్యర్థి అవుతారని జగన్ స్ట్రాంగ్ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.విజయవాడ పార్లమెంట్ స్థానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కలేదు. ఆ పార్టీ ఆవిర్భవించి మూడుసార్లు ఎన్నికలు జరిగాయి. అభ్యర్థుల మార్పు తప్ప అక్కడ మంచి ఫలితం రావడం లేదు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా కోనేరు ప్రసాద్ పోటీ చేశారు. కానీ టిడిపి అభ్యర్థి కేశినేని నాని చేతిలో ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో సినీ నిర్మాత పొట్లూరు వరప్రసాద్ ను రంగంలోకి దించారు. ఆయన సైతం టిడిపి అభ్యర్థి కేశినేని నాని చేతిలో ఓడిపోయారు. అయితే ఈ రెండు ఎన్నికల్లో ఓడిపోయిన నేతలు ఇద్దరూ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కనిపించడం మానేశారు. 2024 ఎన్నికల్లో సిట్టింగ్ ఎంపీగా ఉన్న కేశినేని నానిని వైసీపీలోకి రప్పించి టికెట్ ఇచ్చారు జగన్. కానీ ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కేసినేని చిన్ని చేతిలో ఓడిపోయారు నాని. ఇలా మూడుసార్లు ఆ పార్టీకి షాకింగ్ ఫలితాలు వచ్చాయి.

**ఫైనల్ గా కొడాలి నాని..**

ప్రస్తుతం విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి కొడాలి నాని పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ స్థానం నుంచి వైసీపీలో పోటీకి ఎవరు ముందుకు రావడం లేదు. పెద్దగా ఆసక్తి కనబరచడం లేదు. దేవినేని అవినాష్ పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ ఆయన సైతం విజయవాడ తూర్పు అసెంబ్లీ నుంచి బరిలో దిగాలని చూస్తున్నారు. తనకు ఆసక్తి లేదని తేల్చేశారు. వల్లభనేని వంశీ మోహన్ పేరు తెరపైకి వచ్చింది. కానీ ఆయన సైతం విముఖత చూపారు. ఈ పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి మాజీమంత్రి కొడాలి నాని పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాల్సిందేనని నానికి తెల్చి చెప్పినట్లు సమాచారం. తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన కొడాలి నాని 2004, 2009లో ఆ పార్టీ తరఫున గుడివాడ నుంచి గెలిచారు. తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014, 2019 ఎన్నికల్లో గెలిచారు. జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి కూడా అయ్యారు. మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. చాలా రోజులపాటు అనారోగ్యానికి గురై నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. ఇప్పుడిప్పుడే యాక్టివ్ అవుతున్న తరుణంలో జగన్మోహన్ రెడ్డి ఆయనకు విజయవాడ లోక్సభ పరిధిలో పోటీ చేయాల్సిందేనని తేల్చి చెప్పినట్లు సమాచారం. మరి కొడాలి నాని ఒప్పుకుంటారా? లేదా? అనేది చూడాలి.

## మంగ్లీకి ఏమైంది?

చిక్కుకొని మరింత వివాదాస్పదం అవుతున్నారు. మొన్న ఆ మధ్య తన పుట్టినరోజు పార్టీ జరిగినప్పుడు డ్రగ్స్ తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దానిపై కేసు నడుస్తుండగా.. తాజాగా ఆర్థికపరమైన వివాదం వచ్చి ఆమెపై పడింది. దీంతో మరోసారి వివాదాస్పదం అయ్యారు సింగర్ మంగ్లీ.

**మంచి గుర్తింపు..**

తనదైన ప్రత్యేక వాయిస్తూ ఎంతో గుర్తింపు సాధించారు మంగ్లీ. ఎన్నో సూపర్ హిట్ పాటలు కూడా పాడారు. కానీ ఆమె పాటలు రాజకీయం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పాటలు పాడడమే కాదు ఏకంగా ఆమె ప్రచారం కూడా చేశారు. దీంతో ఆమెపై రాజకీయ ముద్రపడింది. వచ్చిన అవకాశాలు కూడా రాకుండా మానేసాయి. వైసిపి హయాంలో ఆమెకు టీటీడీ భక్తి ఛానల్ లో ఒక పదవి కూడా కట్టబెట్టారు. అయితే వైసిపి ఓడిపోయిన తర్వాత ఆమె తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రకటించుకోవాల్సి వచ్చింది.

**పాటలు సైతం వివాదం..**

సింగర్ మంగ్లీ పాడిన పాటలు కూడా వివాదాస్పదం అవుతూ వచ్చాయి. మొన్న ఆ మధ్యన ఆమె పాడిన బావిలోనే బల్లి పలికే అనే పాట వివాదంలో చిక్కుకుంది. ఓ భాషలో పాపులర్ అయిన పాటను అదే మాదిరిగా తెలుగులో దించేసారని.. ట్యూన్స్ కూడా అవే వాడారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై మంగ్లీ మాత్రం స్పందించలేదు. సోషల్ మీడియాలో రచ్చ కొనసాగుతూ ఉంది. మరోవైపు బాలీవుడ్ లో సైతం ఓ పాటను పాడారు మంగ్లీ. ఆ పాట సైతం తీవ్రమైన వివాదంలో చిక్కుకుంది. దీంతో ఆ పాటను ఆ చిత్రం నుంచి తొలగించాల్సి వచ్చింది. మంగ్లీ క్షమాపణలు కూడా కోరింది. ఇప్పటికీ ఆ పాటకు సంబంధించిన కేసు జాతీయ మహిళా కమిషన్ విచారణ పరిధిలో ఉంది.

**మైక్రో ఫైనాన్స్ పేరుతో..**

అయితే ఇటీవల మంగ్లీ కొంతవరకు సైలెన్స్ పాటిస్తూ వచ్చారు. కానీ ఇటీవల ఆమె పేరు మళ్లీ మీడియాలో మార్మోగిపోతోంది. మంగ్లీ తో పాటు ఆమె సోదరుడు శివ, దర్శకుడు వేణు ఉడుగుల పై పంజాగుట్టలో కేసు నమోదయింది. మైక్రో ఫైనాన్స్ పేరుతో అధిక వడ్డీ, లాభాలు ఇస్తామని చెప్పి ఆ ముగ్గురు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారట. అయితే ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరితే దౌర్జన్యానికి దిగారట. అంతేకాదు ఓ న్యాయవాదిని కారుతో బుద్ధి చంపుతామని బెదిరిస్తున్నారట. దీంతో సదరు న్యాయవాది పోలీసులను ఆశ్రయించడంతో మరోసారి మీడియా ముందుకు రావాల్సి వచ్చింది మంగ్లీకి. తనకు ఏ పాపం తెలీదంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. అయితే ఇలా తరచూ మంగ్లీ వివాదాస్పదం అవుతుండడంతో ఆమెకు సినీ అవకాశాలు సన్నగిల్లే ఛాన్స్ కనిపిస్తోంది.

## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు.

## అనిల్ కుమార్ యాదవ్ వైసీపీలోనే ఉన్నారా?

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ పార్టీ ఓటమి తర్వాత చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. మరికొందరు సైలెంట్ అయ్యారు. అయితే ఇలా సైలెన్స్ పాటించిన చాలామంది నేతలు ఇటీవల యాక్టివయ్యారు. కానీ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ జాడ మాత్రం లేకుండా పోతోంది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేస్తోంది. జగన్ మావిగన్ రాజధాని ప్రతిపాదన నేపథ్యంలో నేతలంతా స్పందిస్తున్నారు. మరోవైపు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ తీరుపై ఇటీవల వైసిపి నేతలు ఆందోళనలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే ఇంత జరుగుతున్నా అనిల్ కుమార్ యాదవ్ జాడ లేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చర్చకు దారితీస్తోంది.

**దూకుడు కలిగిన నేత..**

అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ హయాంలో దూకుడు కలిగిన నేత. తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారు. రెండున్నర ఏళ్ల పాటు మంత్రిగా కూడా ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. కానీ ఇంతవరకు నరసరావుపేట పార్లమెంట్ స్థానంపై దృష్టి పెట్టలేదు. అటు నెల్లూరు సిటీ అసెంబ్లీ స్థానంపై కూడా ఫోకస్ చేయలేదు. కనీసం నెల్లూరు కూడా రావడం లేదు. అప్పుడప్పుడు మీడియా ముందుకు వచ్చి వెళ్ళిపోతున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చి రెండేళ్లు సమీపిస్తోంది. అనిల్ కుమార్ యాదవ్ యాక్టివ్ కాకపోవడం ఏమిటనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

**కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ..**

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు అనిల్ కుమార్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన అనిల్ కుమార్ యాదవ్ 2008లో నెల్లూరు కార్పొరేషన్ లో కార్పొరేటర్ అయ్యారు. ఆ సమయంలోనే నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఆ సమయంలో నెల్లూరు నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 90 స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయడంతో అందులో చేరారు. 2014, 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున గెలిచారు. మంత్రిగా కూడా వ్యవహరించారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఓడిపోయిన నాటి నుంచి వైసీపీలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడం లేదు. పక్క రాష్ట్రాల్లో వ్యాపారాలు చేసుకుంటున్నారు అన్న ప్రచారం ఉంది.

## ఇక గ్రేటర్ విజయవాడ!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో

ఏపీలో మరో మహానగరం అవతరించింది. విజయవాడ నగరాన్ని గ్రేటర్ గా విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న విజయవాడ ను గ్రేటర్ విజయవాడ గా మార్చాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. నగరం చుట్టూ 70 నుంచి 80 గ్రామాలను విజయవాడలో విలీనం చేసి మహానగరం గా తీర్చిదిద్దనుంది. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అందుకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. తద్వారా విజయవాడ నగర పరిధి భారీ స్థాయిలో పెరగనుంది. ప్రధానంగా గన్నవరం తో పాటు పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలు గ్రేటర్ విజయవాడ పరిధిలోకి రానున్నాయి.

**రెండో మహానగరం..**

ఏపీలో ఇప్పటికే విశాఖ మహానగరం ఉంది. ఇప్పుడు ఆ జాబితాలోకి విజయవాడ చేరనుంది. గ్రేటర్ విజయవాడ ను విస్తరించి అమరావతి రాజధానికి అనుసంధానం చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. ఇప్పటికే కృష్ణా నదిపై ప్రకాశం బ్యారేజీకి సమాంతరంగా మరో బ్యారేజీ నిర్మించనున్నారు. దీనికి కూడా టెండర్లు పిలిచారు. తద్వారా విజయవాడ నగరానికి అమరావతికి మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చింది. కానీ చేయలేకపోయింది. అయితే విజయవాడలో కలపాలని కొన్ని గ్రామాలు కోరుకుంటున్నాయి. వద్దని మరికొన్ని గ్రామాలు విజ్ఞప్తులు చేస్తున్నాయి.

**రాజధానితో అనుసంధానించాలని..**

అమరావతి రాజధానితో విజయవాడ మహా నగరాన్ని అనుసంధానం చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది. తద్వారా రాజధాని పరిధిలోని విజయవాడ నగరం కూడా కొనసాగుతుందని భావిస్తోంది. ముందుగా మహానగరంగా అభివృద్ధి చేసి.. క్రమేపి రాజధానికి దగ్గర చేయాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. అయితే ఇప్పటికిప్పుడు మహానగరం విస్తరణ జరిగే పని కాదు. అందుకే వచ్చే యాడాది నాటికి పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

**మారనున్న ముఖచిత్రం..**

గ్రేటర్ విజయవాడ ముఖచిత్రం మారనుంది. గన్నవరం, నూజివీడు, పెనమలూరు, మైలవరం వంటి కీలక నియోజకవర్గం విజయవాడలో విలీనం కానున్నాయి. తద్వారా విజయవాడ నగర పరిధి పెరగడమే కాకుండా అధిక ఆదాయం సైతం సమకూరుతుంది. ఆయా ప్రాంతాలు సైతం అభివృద్ధి చెందుతాయి. నగరికరణ కనిపిస్తుంది. అంతకుమించి రాజధానికి అనుసంధాన నగరంగా విజయవాడ అవతరించనుంది.

## 850 లోక్‌సభ సీట్లు!

33% రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్టు మాత్రమే బిల్లులో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన జరగాలని పేర్కొన్నారు. అయితే.. సీట్లకు సంబంధించి రాష్ట్రాలవారీగా తుది స్థానాల సంఖ్యను డీలిమిటేషన కమిషనే నిర్ణయిస్తుంది కాబట్టి బిల్లులో నిర్ణీత శాతాన్నిగానీ, సంఖ్యనుగానీ ప్రత్యేకంగా పేర్కొనలేదని ఎన్డీయే వర్గాలు వెల్లడించాయి. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన చేపట్టడం వల్ల లోక్‌సభ స్థానాల పరంగా రాష్ట్రాల బలాబలాల్లో చాలా తేడాలు వచ్చే అవకాశం ఉందని 'బార్ అండ్ బెంచ' ఒక కథనంలో విశ్లేషించింది. ఏదేమైనా.. ఐదు దశాబ్దాలుగా స్తంభించిపోయిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు, మహిళా కోటాకు రంగం సిద్ధం కావడంతో రాజకీయాల్లో కొత్త సమీకరణలు చోటుచేసుకోనున్నాయి.

**ఆలస్యం అవకూడదనే..**

2026లో జరిగే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన చేపట్టాలంటే ఆలస్యమవుతుంది కాబట్టి.. అప్పటిదాకా ఆ ప్రక్రియను వాయిదా వేయలేం కాబట్టి.. ఇప్పటికే జరిగిన (2011) జనగణన ప్రకారమే డీలిమిటేషన్ ప్రక్రియను నిర్వహించాలని నిర్ణయించినట్లు కేంద్రం ముసాయిదా బిల్లులో పేర్కొంది. ప్రతి జనగణన తర్వాత లోక్ సభ సీట్లను సర్దుబాటు చేయాలని రాజ్యాంగంలోని 82వ అధికరణలో పేర్కొన్న నిబంధనను తొలగించింది. ఇకపై ఏ జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన ప్రక్రియ చేపట్టాలనే విషయాన్ని పార్లమెంటే నిర్దేశిస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటవుతుందని బిల్లులో పేర్కొంది. రాష్ట్రాలవారీగా సీట్లను కేటాయించడం, నియోజకవర్గాల సరిహద్దులను తిరిగి రూపొందించడం, ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం వంటి బాధ్యతలను కమిషన్‌కు అప్పగిస్తారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు మూడోవంతు సీట్లు కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ కోటాలకు కూడా ఇది వర్తిస్తుందని బిల్లులో పేర్కొన్నారు. ఇక, డీలిమిటేషన కమిషనకు చైర్మనగా సుప్రీంకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి సారథ్యం వహిస్తారు. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ (లేదా ఆయన ప్రతినిధి), సంబంధిత రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇందులో సభ్యులుగా ఉంటారు. తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాలకు లోక్‌సభ స్థానాల కేటాయింపు, అసెంబ్లీ స్థానాల సంఖ్య సర్దుబాటు చేయడం కమిషన్ ప్రాథమిక విధి. విభజన ప్రక్రియలో కమిషన్‌కు సహాయపడేందుకు ప్రతి రాష్ట్రం నుంచి పది మంది 'అసోసియేట్' సభ్యులను నియమిస్తారు. వీరిలో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలు ఉంటారు. అయితే, వీరికి నిర్ణయాలపై ఓటు వేసే/సంతకం చేసే అధికారం ఉండదు. కేవలం సలహాలు, సూచనలకే వీరు పరిమితం. కమిషన్ చైర్మన్ లేదా సభ్యుల పదవుల్లో ఖాళీలు ఏర్పడితే, చట్టంలోని నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం వాటిని వెనువెంటనే భర్తీ చేస్తుంది. బిల్లు ప్రకారం.. కమిషన్ తన విధివిధానాలను స్వయంగా రూపొందించుకుంటుంది. సాక్షులను విచారించడం, పత్రాలను తెప్పించుకోవడం వంటి విషయాల్లో దీనికి సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయి. నిర్ణయాల్లో బేధాభిప్రాయాలు వస్తే మెజారిటీ సభ్యుల మాటే చెల్లుబాటు అవుతుంది. కమిషన సభ్యులు.. నియోజకవర్గాల విభజనలో భౌగోళిక సామీప్యత, పరిపాలన సౌలభ్యం, ప్రజా రవాణాను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రతిపాదనలను గెజిట్‌లో ప్రచురించాక, ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరిస్తారు. దీనికోసం బహిరంగ విచారణలు నిర్వహిస్తారు. కమిషన్ ఇచ్చే తుది ఉత్తర్వులకు చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది. గెజిట్‌లో ప్రచురించిన తర్వాత వీటిని ఏ కోర్టులోనూ ప్రశ్నించడానికి వీలుండదు. అయితే, కొత్త ఉత్తర్వులు వచ్చినప్పటికీ.. ప్రస్తుతం ఉన్న సభలు రద్దయ్యే వరకు పాత నియోజకవర్గాలే కొనసాగుతాయి. మధ్యలో వచ్చే ఉప ఎన్నికలు కూడా పాత పద్ధతిలోనే జరుగుతాయి. ముద్రణ దోషాలు, జిల్లాల పేర్లు మారినప్పుడు అవసరమైన చిన్నపాటి సవరణలు చేసే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉంటుంది. నియోజకవర్గ సరిహద్దులను మాత్రం మార్చకూడదు. పునర్విభజన వ్యవహారాల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఇతర చట్టాల కంటే, ఈ కొత్త చట్టానికే సర్వాధికారాలు ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. కొత్త చట్టం అమల్లోకి వస్తే.. ఇప్పటివరకు అమలులో ఉన్న 'నియోజకవర్గాల పునర్విభజన చట్టం, 2002' రద్దవుతుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## పుల్కల్ గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ల కొరతపై అధికారుల తనిఖీ

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 14: మంగళవారం స్మరణ సాయి భారత్ గ్యాస్, పుల్కల్ ఏజెన్సీపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన నిర్వహించారు. మొత్తం 1275 మంది వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేయగా, ఇప్పటివరకు 290 సిలిండర్లు మాత్రమే డెలివరీ చేయబడ్డాయి. ఇంకా 52 సిలిండర్లు డెలివరీ చేయాల్సి ఉండగా, 988 బుకింగ్స్ పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయంపై డిసిఎస్ఓ గ్యాస్ కంపెనీ సేల్స్ అధికారితో మాట్లాడి, సరఫరాను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. డీలర్లకు సరఫరా వేగవంతం చేయాలని సూచించారు. ఏప్రిల్ 15 నాటికి 344 సిలిండర్లు, ఏప్రిల్ 16 నాటికి మొత్తం పెండింగ్ సిలిండర్లలో 344 పూర్తిగా సరఫరా చేయాలని ఆదేశించారు. వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా 40--50 సిలిండర్లను ఎల్లప్పుడూ నిల్వలో ఉంచాలని ఏజెన్సీ యజమానికి హెచ్చరిక జారీ చేశారు. గ్యాస్ బుకింగ్ చేసిన వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారుల సూచించారు.



## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్ఫి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷-లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## రేపట్నుంచీ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

డీలిమిటేషన్ చేసి, ఆ తర్వాత మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలని తొలుత నిర్ణయించిన మోదీ ప్రభుత్వం.. ఇప్పుడు హడావుడిగా 2011 జనగణన ప్రకారమే డీలిమిటేషన్ చేసి మహిళా రిజర్వేషన్‌ను 2029 లోక్ సభ ఎన్నికలనుంచి అమలుచేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే.. తమకు మహిళా రిజర్వేషన్‌పై అభ్యంతరం లేదని, డీలిమిటేషన్ వల్ల మాత్రం రాష్ట?్రలకు అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీనిపై సంయుక్త కార్యాచరణకు విపక్షాలన్నింటితో సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈమేరకు.. బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగే సమావేశంలో డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ తదితర పార్టీల నేతలు పాల్గొననున్నారు. 2021 జనాభా లెక్కలు పూర్త.యిన తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే ఆప్, ఆర్జేడీ, డీఎంకే పార్టీలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా ప్రతిపక్షాల మద్దతు లేకుండా రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందడం కష్టమని తృణమూల్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ చెప్పారు. రాజ్యాంగ సవరణ ఆమోదం పొందడానికి 364 ఓట్లు అవసరం కాగా ఎన్డీఏకు 293 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో.. కొన్ని ప్రతిపక్ష పార్టీలను ఒప్పించడానికి, చీల్చడానికి, గైరు హాజరు చేయించడానికి మోదీ శిబిరం తీవ్ర యత్నాలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు.. బీజేపీ, తెలుగుదేశం సహా ఎన్డీఏకు చెందిన అన్ని పార్టీలూ తమ సభ్యులకు విప్ జారీ చేశాయి. ఈ పార్టీలకు చెందిన మహిళా నేతలందర్నీ లోక్ సభ గ్యాలరీకి రప్పిస్తున్నారు.

## రాజుపేట గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గిరిజన ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర రమేష్ నాయక్ రమాదేవి దంపతులు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో మంగళవారం రాజుపేట గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి జై భీమ్ నినాదాలతో మారుమోగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొర్ర రమేష్ పాల్గొని, అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొర్ర రమేష్ నాయక్ సీతామణి దంపతులు కొర్ర రమాదేవి బాయ్ మాట్లాడుతూ కులం మతం లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు బలహీన వర్గాలకు మహిళలకు సమాన హక్కులు లభిస్తున్నాయి అని కొనియాడారు. సబ్బు నాగయ్య ప్రజా కవి రాంకి జానకి రామయ్య మందుల ప్రసాద్ ఉప్పుల వీరభద్రం ఉదయ్ సెపి హాజరైనారు ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు నాయకులు గ్రామ జై భీమ్ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామ ప్రజాసంఘాల నాయకులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21 సంవత్సరాలు ఏలుబడికి చెక్!

(మొదటి పేజీ తరువాయి)

బీహార్ కు దాదాపు 21 సంవత్సరాల పాటు పాలించిన ముఖ్యమంత్రి నితీష్ నిర్ణయం రాజకీయ వర్గాల్లో సంచలనం రేపింది. ఇప్పటివరకు కూటములను మార్చుకుంటూ తనదైన ముద్ర వేసుకున్న నితీష్ కుమార్ ఈ నిర్ణయం తీసుకోవడంతో పొలిటికల్ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతోంది. అయితే గెలిచిన ఐదు నెలల కాలానికి నితీష్ కుమార్ తన ముఖ్యమంత్రి పదవి వదులుకోవడం అనేది సంచలనమే.

**ఐదు నెలల కిందట ఎన్నిక...**

ఐదు నెలల కిందట 243 మంది సభ్యులుగా ఉన్న బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఇండియా కూటమిని మట్టి కరిపించి ఎన్డీఏ ఘన విజయం సాధించింది. అసెంబ్లీలో బిజెపి అతిపెద్ద పార్టీగా నిలిచింది. కానీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ కుమార్ పేరుతో ఎన్నికల ప్రచారానికి వెళ్లడంతో ఆయనకు ఆ పదవి అప్పగించింది. కానీ ఐదు నెలల కాలానికి తన పదవిని వదులుకునేందుకు నితీష్ సిద్ధపడ్డారు. దీంతో బిజెపి అతిపెద్ద పార్టీగా నిలవడంతో తన శాసనసభ పక్ష సమావేశంలో కొత్త నాయకుడును ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవికి డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన పేరును ఖరారు చేసే అవకాశం ఉంది. మరోవైపు నిత్యానంద రాయి, రేణు దేవి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఎన్డీఏ కూటమి సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే పరిస్థితి ఉంది.

**ముందుగానే మంత్రి వర్గానికి సమాచారం..**

నితీష్ కుమార్ తన రాజీనామా నిర్ణయాన్ని ముందు గానే మంత్రి వర్గానికి తెలియజేసినట్లు తెలుస్తోంది. కొత్త ప్రభుత్వానికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తానని పేర్కొన్నట్లు సమాచారం. గతంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గుర్తింపు పొందిన ఆయన.. కేవలం మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త ముఖ్యమంత్రి ఎంపిక అనంతరం మరోసారి ప్రమాణ స్వీకారం ఉంటుంది. నితీష్ కుమార్ వైదొలగడంతో బీహార్ రాజకీయాల్లో కొత్త అధ్యయనం ప్రారంభం కానుంది. సుదీర్ఘకాలం తరువాత బిజెపికి బీహార్ హస్తగతం అయినట్లు అయింది.

## మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

- అంబేద్కర్ జయంతి రోజున విగ్రహాల ఆవిష్కరణ
- అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం
- విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యం
- సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ పోరాటం
- యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి
- శివాజీ జీవితం దేశభక్తి, ధైర్యానికి ప్రతీక
- స్వరాజ్య స్థాపనలో శివాజీ పాత్ర విశిష్టం
- యువతలో ధైర్యం, క్రమశిక్షణ అవసరం
- వడకపల్లిలో అంబేద్కర్, శివాజీ మహారాజ్ విగ్రహాను ఆవిష్కరించిన జీఎమ్ఆర్
- పాల్గొన్న రుద్రారం శంకర్, ఈర్ల దేవానందం, బిఆర్ఎస్ యువ నేత మాద్రి పృథ్వి రాజ్



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్ 14:** మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలను మంగళవారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే ఎన్నో కష్టాలు, వివక్షలను ఎదుర్కొన్న అంబేద్కర్ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు పునాది వేశారని తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో విశిష్ట స్థానం పొందిందని అన్నారు. ప్రస్తుతం యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే దేశ చరిత్రలో అజరామరుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం దేశభక్తి, ధైర్యం, నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక నేత రుద్రారం శంకర్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, బీఆర్ఎస్ యువ నేత మాద్రి పృథ్వి రాజ్, మాజీ సర్పంచులు లలిత మల్లేష్, భాస్కర్ గౌడ్, పాండు, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు రాంరెడ్డి, ఇతర ప్రముఖులు, దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని హంగులతో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న డెల్టా హై స్కూల్



క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో డెల్టా హైస్కూల్ అన్ని హంగులతో ప్రారంభోత్సవం కానుంది డిజిటల్ క్లాసులతో ఏసి గదులు సిసి కెమెరాల పర్యవేక్షణలో అత్యంత ఆధునికమైన పద్ధతులతో విద్యను అందించేందుకు డెల్టా హైస్కూల్ సమాయత్తం అవుతుంది వలిగొండ భువనగిరి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన సబ్ స్టేషన్ సమీపంలో డెల్టా హైస్కూల్ అత్యంత ఆధునికతతో మెరుగులు దిద్దుకుంటుంది గత 15 సంవత్సరాల కు పైగా వలిగొండ మండల కేంద్రంలో డెల్టా హైస్కూల్ ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులుడాక్టర్లు ఇంజనీర్లుగా కూడా పాఠశాల నుండి నియామకం అయ్యారుఅదే క్రమంలో సొంత పాఠశాల నూతన భవనాన్ని అత్యాధునికంగా తుది మెరుగులు దిద్దుకుంటుంది పాఠశాల గదులలో ఏసి డిజిటల్ సీసీ కెమెరాల పర్యవేక్షణతో డెల్టా హై స్కూల్ ప్రారంభం కానుంది విశాలమైన గదులు విద్యార్థుల ఆటల కోసం ప్రశాంత వాతావరణంలో మైదానం వలిగొండ సమీపంలో మెయిన్ రోడ్డు పక్కన ఈ పాఠశాల భవనం రూపు దిద్దుకుంది ఉన్నత విద్యను అందించేందుకు అన్ని హంగులతో నూతన భవనాన్ని నిర్మించి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ పబ్బు శ్రీధర్ ప్రిన్సిపాల్ వెంకటేష్ తెలిపారు. జూన్ 5 న నూతన పాఠశాల భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## పుట్టపాకలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలపుట్టపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని పుట్టపాక చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండమీది కిరణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మెరుగు సత్యం వార్డుమెంబర్లు గంగదేవి విజయలక్ష్మి స్వామి పిట్ట హరిత రామచంద్రం గజం రమేష్ గూడెల్లి మమత బాలరాజు చిలుకూరి రేణుక సైదులు నెల్లికంటి హేమలత శ్రీశైలం ఆడెపు సురేష్ కుమార్ పిట్ట పెంటయ్య జెల్ల మార్కండేయ చెన్నోజు బ్రహ్మాచారి పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ కార్యదర్శి పగిడిమర్రి భావనాఋషి గంజి వెంకటేశ్వర్లు పిట్ట కృష్ణ, సుక్క ఆనంద్ ఏర్పుల అర్జున్ సుక్క శంకర్ ఈదుల ముత్యాలు బొల్లెపెల్లి లక్ష్మణ్,బట్టు విజయ్ కుమార్ బండమీది లింగస్వామి గజం శ్రీకాంత్ గూడ పవన్ చిలుకూరి ముత్యాలు గజం వెంకటేశం బొల్లెపెల్లి గణేష్ గంజి రాము గుజ్జరి వెంకటేశం మహిళలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



# మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టం :మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చండూరు, క్రైమ్ మిర్రర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన రాజ్యాంగాన్ని రచించాడని, బిఆర్ అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్ల బిక్ష వల్ల ఈరోజు ఎంతోమందికి సర్పంచులు గాని ఇతర ఉన్నత పదవులు వచ్చాయని అన్నారు. ఆయన స్ఫూర్తితో చిన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని, అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి కెసిఆర్ సారధ్యంలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. కుల వివక్ష లేకుండా అందరూ సమానమే అని తెలిపి అందరినీ ఒకటి చేసిన అంబేద్కర్ మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. స్వతంత్ర భారతదేశనికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలు అందించడానికి కొనియాడారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రావాలని కొట్లాడి సాధించినాడని తెలిపారు.ఆయన ఏ ఒక్కరికి,ఏ కులానికి సొంతం కాదని అంబేద్కర్ అందరివాడు అని కొనియాడారు. ఆయన చేసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ తెచ్చుకుని ఈరోజు ఇంత అభివృద్ధి జరుగుతుంది. ఇప్పుడు ఆయన అందరికీ మహానుభావుడు మాత్రమే కానీ రానున్న బావితరాలకు శ్రీరాముడు, వెంకటేశ్వర స్వామి లాగా ఆయన ఫోటో ప్రతి ఇంట్లో పెట్టుకుని దేవుడులా పూజిస్తారని అన్నారు. అంబేద్కర్ అందరికీ జ్ఞానం పెంచుకోవాలని దీనివల్ల అందరూ చదువుకొని, చదువుకుంటేనే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. ఆయన రాజ్యాంగం రాయడం పట్ల ఆయన స్ఫూర్తితోటే ఈరోజు ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు వచ్చాయని తెలిపారు.



**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

అంబేద్కర్ స్ఫూర్తితో కొట్లాడే సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి తాగునీరు, కరెంటు నిరంతరాయంగా వచ్చేవని కానీ ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే పర్యవేక్షణ లోపం వల్ల చాలా ఇండ్లకు కృష్ణా జలాలు రావడం లేదని అన్నారు. అదేవిధంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరారు. రైతులు వరి ధాన్యం కోసిన తర్వాత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు అన్ని కష్టాలే ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ తో గాని సంబంధిత మంత్రులతో గాని మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా మనకు వచ్చే సాగునీటి విషయంలో కూడా ప్రభుత్వంతో మాట్లాడాలని, మునుగోడుకు ఎలాగైనా సాగునీరు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, సర్పంచ్ బొమ్మల సుగుణమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, బిఆర్ఎస్ నాయకులు ఎత్తపూ మధుసూదన్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరీ సత్తయ్య, ఉప సర్పంచ్ సరీకొండ ముత్యాలు, అంబేద్కర్ విగ్రహ నిర్వాహకులు పందుల రాజు, బొమ్మల సురేష్, బొల్లెద్దు శశిధర్, పందుల రమేష్, బొల్లెద్దు వెంకటేష్, పందుల రవి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకల్లో అమరేందర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బాలాపూర్ మాల సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులర్పించిన కాంటిస్టెడ్ ఎమ్మెల్యే మరియు పీసీసీ కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గట్టు బాలకృష్ణ విజయ్, కుమార్, తోట భాను ప్రసాద్, వంగేటి మధుసూదన్ రెడ్డి గిరి, రాజేష్ ఠాకూర్, మనోహర్, అమృత నాయుడు, అరుణ్ జ్యోతి, రాఘవేందర్, పవన్ కుమార్, నాగార్జున బాబు, వినయ్ కుమార్, శంకరయ్య, దార్చ సత్యనారాయణ, మర్రి చంద్రశేఖర్, కొప్పుల శ్రీనివాసరావు, ఎంసీ శేఖర్, గణేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఓయూ జాక్ సరిపల్లి మురళి శ్రావ్య గార్ల సహకారంతో డివిజన్ దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా దారి గుండా వెళ్లే బాటసారి లకు దాహం తీరాలని మజ్జిగ మరియు త్రాగునీరు ఒక్కరోజు చలివేంద్రం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాశమల్ల అనిల్ కుమార్,ఆకారపు యేసు, నల్లగంటి రమేష్, మేకల సాగర్ రెడ్డి, అనపర్తి యాదగిరి,నారపాక అంజి, కురుపాటిశంకర్, బుషిపాక శంకర్, ఇరిగి చరణ్,ఇరిగి శంకర్, ఇరిగి వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## బోయగుబ్బలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామ పంచాయితీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగులగడ్డ స్వామి, ఉప సర్పంచ్ బొమ్మగోని లింగస్వామి, వార్డు సభ్యులు, కార్యదర్శి వైష్ణవి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి/చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్ అవిష్కరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కె మధుసూదన రావు, అగ్నిమాపక అధికారులు అబ్దుల్ హమీద్,మధుకర్,మధుసూదన్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# చందేపల్లిలో మహనీయుల విగ్రహావిష్కరణ మహోత్సవం

### అట్టహాసంగా అంబేద్కర్,బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

### ముఖ్య అతిథులుగా హాజరైన జే.బి రాజు, గొంగిడి సునీత, గోవింద్ నరేష్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జే.బి రాజు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, అలాగే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చరిత్రలో చెరిగిపోనిది అని కొనియాడారు. వారి విగ్రహాలను ఒకే చోట ప్రతిష్టించడం గ్రామానికే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. కేవలం విగ్రహాల ఏర్పాటుతోనే సరిపెట్టకుండా, వారు చూపిన బాటలో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పట్నం రాయగిరి కుటుంబ సభ్యుల ఉదారతను అతిథులు కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి సంజీవ, పట్నం రాయగిరి రితీష్, రఘు రాజు, హసిత్, అంబేద్కర్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి రామచందర్, అంజయ్య, వీరస్వామి, యాదగిరి, నగేష్, శంకర్ సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామంలో మహనీయుల స్మృతిని చాటినందుకు గ్రామస్తులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ సుదగాని మల్లేష్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్, దూదిపాల రవీందర్ రెడ్డి, సుదగాని జయరాములు, అరవింద్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు సోమశేఖర్, నిమ్స్ ఆసుపత్రి సుశీల కుమారి, రాయగిరి జ్ఞానేశ్వర్, మంద శంకర్, జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి, జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్, జిల్లా నాయకులు బూడిద జానీ, మండల అధ్యక్షుడు ఆడేపు శ్రీనివాస్, కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షులు బోట్ల నర్సింగరావు, కడిగళ్ళ నరసింహులు, గోసంగి పరమేష్, బోట్ల చిన్న రాములు, వెల్మజాల యాదయ్య, మందుల కిష్టయ్య బోట్ల నగేష్, నిమ్మల నవీన్, కమిటీ సభ్యులు, అన్ని కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకలో ఎపురి యాకన్న, సురేష్ కళా బృందం వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్రను, వారు చేసిన పోరాటాలను తమ పాటల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. విగ్రహాల ఆవిష్కరణ సమయంలో ప్రజలు, యువకులు "జై భీమ్" నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు.





బాబాసాహెబ్ బిమ్రావ్ అంబెద్కర్ 135వ జయంతి సందర్భంగా 59వ డివిజన్ అంబేద్కర్ నగర్, జిల్లెలగూడ లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి కమిటీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు, ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జజాల మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శాంతమూర్తి, వంగ శ్రవణ్ కుమార్ రెడ్డి

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, 135వ జయంతి ఉత్సవాలను మంగళవారం, ట్యాంక్ బండ్ వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని, సమానత్వం, విద్య, స్వాభిమానం అనే పునాదులపై, ఆయన చూపిన బాట నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. కేవలం విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని, యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనిపిలుపునిచ్చార. భారతదేశం నేడు గొప్ప ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతోందంటే, అది అంబేద్కర్ దూరదృష్టి వల్లే సాధ్యమైందని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు, వివిధ సంఘాల సభ్యులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 15-4-2026


# కత్తితో కాకుండా కలంతో యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం ప్రారంభించిన అనిల్ కుమార్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** కత్తితో గన్నుతో కాకుండా కలంతో పెన్నుతో పోరాట యుద్ధం చేసి గెలిచిన యోధుడు అన్ని వర్గాలకు హక్కులను సాధించిన ధీరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పడిగల రేణుక ప్రదీప్ లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ కి నివాళులర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ కత్తితో కాకుండా కలంతో ఎలా పోరాడాలో గన్నుతో కాకుండా పెన్నుతో సమాజ అసమానతలపై తిరుగుబాటు చేయాలో అంబేద్కర్ ని చూసి నేర్చుకోవాలని, ఈ ప్రపంచంలో అత్యంత జ్ఞానవంతుడు సుమారుగా 32 డిగ్రీలు సంపాదించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని, ఐక్యరాజ్యసమితి అగ్రరాజ్యం అమెరికా యావత్ ప్రపంచం అంతా అంబేద్కర్ ని కీర్తించడం అంటే భారతదేశానికి అంబేద్కర్ తీసుకువచ్చిన గుర్తింపు అందరం అర్థం చేసుకోవాలని ప్రపంచంలో భారతదేశం ఈ స్థాయిలో ఉందంటే అంబేద్కర్ రచించిన పటిష్టమైన రాజ్యాంగమే కారణమని అన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో అందరం ముందుకు వెళ్లాలని సుమారు 1000 మంది రోగులు వారి బంధువులు పేదలు సామాన్య ప్రజలకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేష్ చిస్తి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ సుమయ్య తబస్సుశీ, తాహీరా బబ్లు, జంగిటి వినోద్, గుర్రాల శ్రీనివాస్, నాయకులు దర్గాయి గణేష్, జాలిగం శివ, నీలం నరసింహ, దర్గాయి శ్యామ్ కుమార్, కుతాడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ గోడిశెల సంధ్యారాణి

**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 14( క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ కులమతాలకు అతీతంగా సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగ ఫలితంగానే నేడు అణగారిన వర్గాల వారు ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు.వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను తొలగించేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

## ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవాలు



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో దళిత విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిలకరాజు చందన రాజు, స్థానిక ఎస్సై జగన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి మరియు మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు దళిత యువత సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా డా బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎస్ఈ కే సురేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో మంగళవారం రోజున రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డా. బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్బంగా ఎస్ ఈ ఆపరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కె సురేష్ కుమార్, డి ఈ ఈ ఆపరేషన్ భువనగిరి సంఘం వెంకటేశ్వర్లు, డి ఈ ఈ ఎంఆర్ టి యాదాద్రి విజయ్ భాస్కర్ రెడ్డి,ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా ఎస్ ఈ, ఆపరేషన్ జిల్లా కె.సురేష్ కుమార్,డి ఈ ఆపరేషన్ భువనగిరి సంఘం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలని,వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.అనంతరం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా మాజీ ప్రెసిడెంట్ ఎంఆర్ రవీందర్,మాజీ ప్రధాన కార్యదర్శి బొట్ల రాజేశ్వర్ మాట్లాడుతూ గొప్ప మహనీయుడు వారిని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి సి సంఘం నాయకులు నరేష్, ఎస్సీ ఎస్టీ భువనగిరి డివిజన్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల దుర్గయ్య, నాయకులు శ్రీకాంత్, గోవర్ధన్ ,బీబీనగర్ మాజీ సబ్ డివిజన్ లీడర్ పి.మహేష్ ,ఆలేరు మాజీ సబ్ డివిజన్ లీడర్ బోట్ల నరేష్,చౌటుప్పల్ మాజీ అడిషనల్ సెక్రటరీ కె.నర్సింహ, ఆలేరు మాజీ సెక్షన్ లీడర్ సిద్దేశ్వర్ ,భువనగిరి సెక్షన్ లీడర్ యాకూబ్ స్వామి మరియు విద్యుత్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

**మాదాపూర్ వార్త మిర్రర్ :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పార్టీనాయకులు, అంబేద్కర్ గారి అభిమాన సంఘం నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు.



## అయ్యప్పస్వామికి అభిషేకం అలంకరణ పూజ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజు విషు పురస్కరించుకొని ఆలేరులోని రంగనాయక స్వామి ఆలయంలో సత్యం గురుస్వామి అయ్యప్ప సేవా సన్నిధానం స్వాములు అయ్యప్ప స్వామి వారికి అభిషేకం మరియు అలంకరణ పూజ చేయడం జరిగినది.స్వామివారికి కొత్త పంట మరియు పప్పు దినుసులు కూరగాయలుచే అయ్యప్ప స్వామి వారికి పూజ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో రంగనాయక స్వామి ఆలయ అర్చకులు శేషగిరి పంతులు, రాజు పంతులు ఆధ్వర్యంలో పూజ చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి పాస్ కంటి సోమయ్య,పడకంటి సందీప్, ఎలగందుల సందీప్ ,బందెల విష్ణు,జూకంటి కృష్ణ,బెల్దె కాశీనాథ్ ,చేన్న రాజేష్ , బ్రహ్మచారి ,సాయి ,రవి నాయక్, యాదగిరి ,శ్రీశైలం, రామాంజనేయులు మరియు స్వాములు పాల్గొనడం జరిగినది.



## సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు అంబేద్కర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలంగాణ జాగృతి కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యకమము అనంతరం రాష్ర కార్యదర్శి దూగంట్ల నరేష్, రాష్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాము యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి మహిళా విభాగం నాయకురాల్లతో కలసి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. కుల నిర్మూలన, సామాజిక సమానత్వం మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అనన్యం. బాబాసాహెబ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు, ఆయన యావత్ భారతదేశ గర్వకారణం, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడమే అంబేద్కర్ ఆశయం చదువుకో, సమీకరించు, పోరాడు అనే నినాదంతో బలహీన వర్గాల్లో ఆయన స్ఫూర్తిని నింపారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత సూచనలతో తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం మరియు సమానత్వ బాటలో నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** ఇంటర్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎల్లాపురం



గ్రామానికి చెందిన బాలికలు చింతలచెరువు లావణ్య,గుంటుపల్లి వాణి లను గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళ సురేష్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా శాలవతో ఘనంగా సన్మానించారు. లావణ్య ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ బైపిసి 402/470 మార్కులు సాధించారు .నిరుపేద కుటుంబంలో జన్మించిన లావణ్య, చిన్నతనం నుంచే ప్రతిభ చాటుతూ పదవ తరగతి మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించి ప్రస్తుతం ఇంటర్ ఫస్టియర్ మాహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల పాఠశాల గుడుగుంట్ల పాలెం చిల్లపల్లి ఫస్ట్ ఇయర్ పూర్తి చేసి మంచి మార్కులు సాధించి మండల స్థాయిలో సత్తా చాటారు. గుంటుపల్లి వాణి ఇంటర్మీడియట్ సెకండియర్ 975/1000 మార్కులు సాధించారని, నిరుపేద కుటుంబంలో జన్మించిన గుంటి పల్లి వాణి చిన్నతనం నుంచి ప్రతిభ చాటుతో పదో తరగతి మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల చదివి మంచి మార్కులు సాధించి ప్రస్తుతం ఇంటర్మీడియట్ మాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో చల్లపల్లి పూర్తి చేసి మంచి మార్కులు సాధించారు.ప్రభుత్వ కళాశాలలో చదివి మంచి మార్కులు సాధించిన వారిని పలువురు ప్రశంసించారు.భవిష్యత్ లో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవిచంద్ర ,ఉప సర్పంచ్ షేక్ అజీమ్ , పెరుమాళ్ల రమేష్ ,జన్నా రెడ్డి వెంకట్ రెడ్డి ,మహేష్ హుస్సేన్ ,సైదులు, రవి ,లింగస్వామి , గ్రామ పెద్దలు, యూత్, మహిళలు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదాపూర్ వార్డు ఆఫీస్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాదాపూర్ వార్డు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఎ అసోసియేషన్ నాయకులు సయ్యద్, అజారుద్దీన్, అంజలి, సంతోష్ ఘటించి మాట్లాడారు. దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన గొప్ప మనిషి అని కొనియాడారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డం శాంతి కుమార్,సంతోష్ శ్రీనివాసరెడ్డి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాం



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో ప్రపంచ మేధావి, మహనీయుడు భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, గ్రామంలో జ్ఞాన యాత్ర నిర్వహించారు. అనంతరం గుండు జంగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. మహనీయులు, మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు, పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ధోనురి నర్సిరెడ్డి, గుండు జంగయ్య, సుర్వి దామోదర్, ఉప్పల పెల్లి బాలు మాట్లాడుతూ, ఈ దేశంలో స్వాతంత్రం, రాకముందు, సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం, ఎందరో మహానుభావులు పోరాడారు, అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, ఎందరో మహనీయులు పోరాడారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత, భారత రాజ్యాంగ రచన కమిటీలో, చైర్మన్ గా ఉండి అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, మన దేశానికి ఒక రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని, సామాజిక సమానత్వం కావాలని, కులరహిత సమాజం కావాలని, లౌకిక ప్రజాతంత్ర ఫెడరల్ వ్యవస్థ ఉండాలని, ఒక రాజ్యాంగాన్ని రాసి ఇవ్వడం జరిగింది.ఆ రాజ్యాంగం ద్వారానే హక్కులు వచ్చాయని అన్నారు.అందరికీ ఓటు హక్కు కల్పించాలని, రిజర్వేషన్లు ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరిచారు. ఆ ఫలితాలను నేడు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మహిళలు, ఉద్యోగ ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని అన్నారు. భారతదేశంలో ఉన్న పాలకులు, మతోన్మాద ఎజెండాతో, మనుధర్మ సంస్కృతిని ముందుకు తీసుకువస్తూ భారత రాజ్యాంగాన్ని అందులో ఉన్న లౌకిక విలువలను ధ్వంసం చేయాలని చూస్తున్నారు. సకల జనుల రక్షణగా ఉన్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరునిపై ఉన్నదని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ సభ్యులు సుర్వి లింగస్వామి, 6వ వార్డ్ సభ్యులు గుండు లింగస్వామి, ఏర్పుల రాజేష్, రమేష్, సాయి కుమార్, గుండు లింగన్న, సుర్వి లింగస్వామి, యాదగిరి, గుండు శ్రీనివాస్, రాజు, సుర్వి లింగస్వామి, బాత్క రమేష్, గుండు నరసింహ, సుర్వి చిన్న, శివశంకర్, శ్రీకాంత్, జనిగల యాదయ్య, రాజు, గంగాదేవి బిక్షపతి, తదిరతులు పాల్గొన్నారు.



## భారతదేశం మరువలేని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి: అనిల్ కుమార్ యాదవ్....

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మసీద్ బండ గ్రామంలోని విగ్రహానికి పూలమాల వేసినమసుమంజలరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కోట్లాది పీడిత, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ గారి కృషి అపారమని, ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారని అన్నారు. తద్వారా అందరికి సమాన హక్కులు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దళితుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. సభాపతి స్థానాన్ని దళితవర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంది అని అన్నారు. 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందామని తెలిపారు.విద్య, హక్కులు, అవకాశాల్లో సమానత్వం సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు.ఈ జయంతి సందర్భంగా మసీద్ బండ లోని మాదిగ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ వెంకటేశ్వర్లు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్,మారబోయిన మహేష్ కుమార్ యాదవ్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ గోపాల్ , ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్ లావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి భాస్కర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు



పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరియు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి పాల్గొన్నారు.ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని,ఆ తర్వాత బస్ స్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు.ఆ తర్వాత ఆలేరు పట్టణంలోని ఎస్సి కాలనీలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈ ఎల్ వి భాస్కర్



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుజ్జ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈ ఎల్ వి భాస్కర్, అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా గుజ్జ గ్రామంలో అంబేద్కర్ కి నివాళులు అర్పించి గుజ్జ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని సర్పంచ్ పాలకవర్గానికి అన్ని విధాలుగా నేను అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది, గతంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఇరుగుదిండ్ల శ్రీనివాస్,భాస్కర్ అన్న సహకారం మరువలేనిది అని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర కవితా సైదులు, ఉప సర్పంచ్ ఎలిజాల శ్రీను, ఎర్ర వెంకటేష్, యాదవ రెడ్డి, చాడా నరసింహ, పగిళ్ల శ్రీకాంత్, ఎర్ర శ్రీశైలం,ఎర్ర సాయికుమార్, ఎర్ర హరి, చాద శ్రీను, నల్ల రామకృష్ణ, చాపల సందీప్, బర్ల రాజు, , నాగేష్, దోటి రాములు, ఎర్ర అనిత, మౌనిక, హనుమాయమ్మ, సంతోష, గ్రామస్తులు ,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమానత్వం ద్వారానే కులనిర్మూలన జరుగుతుంది

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫురితో మనువాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం పోరాడుదాం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14::** భూమి లేని పేదలందరికీ భూపంపిణీ జరిగి, అందరికి ఉపాధి కల్పించినప్పుడే ఆర్థిక సమానత్వం వస్తుందని ఆర్థిక సమానత్వం కుల నిర్మూలన జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో సీపీఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా " భారత రాజ్యాంగం - సామాజిక న్యాయం " అనే అంశంపై సదస్సు నిర్వహించగా ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ నాటి రిజర్వేషన్లు పేదలకు కాస్తో కూస్తో విద్యా, వైద్యం, ఉపాధికి ఉపయోగపడుతుందని కానీ 1991 నుండి నూతన ఆర్థిక విధానాలు భారతదేశంలో అమలు చేపట్టిన నాటినుండి ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం కూడా రాను రాను ప్రైవేటు పరం అవుతున్న పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వ రంగం పోవడం వల్ల రిజర్వేషన్లు కూడా రోజురోజుకు తగ్గుతున్నాయని అన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని వారు కోరారు. మోడీ బిజెపి పాలనలో కార్పొరేట్ శక్తుల ఆస్తులు పెద్ద ఎత్తున పెరిగి పేదలు మరింత పేదలుగా మారారని అన్నారు. దేశంలో 35 కోట్ల మందికి సరైన తిండి లేదని పౌష్టికాహారము అందడం లేదని తెలిపారు. ఇంకా విద్యా, వైద్యం



పేదలకు సరిగా అందడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. రానున్న కాలంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ రాజ్యాంగము ప్రతి పౌరుడికి సమానత్వం, సమాన హక్కులు, అవకాశాలు గౌరవం రాజ్యాంగం ద్వారా కల్పించిందని తెలిపారు. కుల, మత, లింగ వర్గ భేదాలు లేకుండా సమానత్వం సాధన కోసం రాజ్యాంగం కృషి చేస్తుందని, బలహీన వర్గాల రక్షణ కోసం మరియు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాల కోసం రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్టికల్స్ రూపొందించారని తెలిపారు.కానీ బిజెపి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని మార్చి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తేవాలని చూస్తుందని దీనికి వ్యతిరేకంగా వామపక్షవాదులు, అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు ఉద్యమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అధ్యక్షత వహించగా జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేష్, మచ్చ భాస్కర్, కొల్లూరి సిద్ధిరాజు, అనాజిపురం గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , మండల నాయకులు నరాల చంద్రయ్య, దయ్యాల మల్లేష్, బొల్లెపల్లి స్వామి, బండి శ్రీను, పాక జహంగీర్, మధు, మాణిక్యం,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన సామాజిక పోరాటాలను చేపట్టాలి

### మనువాదంపై పోరాడటమే అంబేద్కర్ కిచ్చే నిజమైన నివాళి

### కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన సామాజిక పోరాటాలను చేపట్టాలని, మనువాదంపై పోరాడటమే అంబేద్కర్ కిచ్చే నిజమైన నివాళి అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ లు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ లోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో పాలిస్తున్న పాలకులు తమ మనువాద సిద్ధాంతాలను ప్రజలపైన బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దాంట్లో భాగంగానే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపైన, మహిళలపైన దాడులు, హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని వారు విమర్శించారు. రాజ్యాంగంలో పొందుపర్చిన 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ సంపన్న వర్గాలకు కొమ్ముగాస్తున్నారని వారు స్పష్టం చేశారు. అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమానత్వం సాధనకోసం వర్గ ప్రజా సామాజిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, బివికె మేనేజర్ వై శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరికంటి చిరంజీవి, కర్లకుంట నరేష్, చెరుకుపల్లి వీరభద్రం, ఎస్ కె సైదులు, సుభాష్ పివాల్, గుమ్మడి భిక్షం, మందుల వెంకన్న, జార్జి, వరకుమార్, నర్సయ్య, ఎస్ రాంబాబు, ఐద్వా నాయకురాళ్లు నాగసులోచన, బేగం, నందిపాటి పావని, అమరావతి, అరుణ, బీబీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

### మల్లికార్జున స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

### మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్




**చౌటుప్పల్,ఏప్రిల్ 14, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మల్లికార్జున ఒలంపియాడ్ స్కూల్లో గ్రాడ్యువేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మండల విద్యాధికారి గురువారావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి చేతుల మీదుగా చిన్నారి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని చిన్నతనం నుండి విద్యని నిరంతరం అభ్యసించే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు క్రమశిక్షణ, ఉన్నత విలువలతో కూడిన విద్యని అందించడం ద్వారా సమాజంలో ఉన్నత పదవులలో ఉండి సమాజానికి సేవ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,ఎంఈఓ గురువారావు, మల్లికార్జున హై స్కూల్ చైర్మన్ మారపల్లి మల్లారెడ్డి,డైరెక్టర్లు భీమిడి ధరణి,మారెపల్లి తేజస్విని, ప్రిన్సిపాల్ కన్నయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దేగల సైదయ్య ఆశయసాధనకు ఉద్యమించాలి

**సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి**

**ఘనంగా ఏఐకేఎస్ ఆవిర్భావ వేడుకలు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కోరట్లగూడెం మాజీ ఎంపీటీసీ అమరజీవి దేగల సైదయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో దేగల సైదయ్య 30వ వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు దేగల వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేగల సైదయ్య పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో గ్రామంలో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో కాకతీయ పేపర్ మిల్లులో విధులు నిర్వహిస్తూ సిఐటియు నాయకునిగా కార్మికులందరినీ ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమించారన్నారు. సొంత గ్రామం కోరట్లగూడెంలో కూడా అనతి కాలములోనే కాంగ్రెస్ కోట బద్దలు కొట్టి కమ్యూనిస్టు జెండా ఎగరవేయడంలో కీలక భూమిక పోషించారన్నారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన సిపిఐ(ఎం) ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు. కుటుంబ ఆర్థిక సమస్యలు వేధిస్తున్న మొక్కవోని ధైర్యంతో పార్టీ సిద్ధాంతాలే శిరోధార్యంగా భావించి గ్రామంలో యువత, మహిళలను చైతన్యపరచడం, క్రీడలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీని అగ్రభాగాన నిలవడంలో ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం నేటి తరానికి ఆదర్శమన్నారు. నేలకొండపల్లి పట్టణానికి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉన్న పాత కోరట్లగూడెం గ్రామాన్ని కూసుమంచి నేలకొండపల్లి ప్రధాన రహదారి వద్దకు తరలించడంలో, వేరువేరుగా ఉంటున్న ఎస్సీ బీసీ కాలనీలను కలిపి ఒకే చోట నిర్మించడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. గ్రామంలో కొంతమంది పెద్దలు వ్యతిరేకించిన వారి మాటలను పట్టించుకోకుండా ఎస్సీ బీసీ అనే తేడాలు, అంటరానితనం లేకుండా అందరినీ కలిపి తన తమ్ముడి పెళ్లి ఫంక్షన్ లో భోజనాలను ఏర్పాటుచేసి దళితుల మనసును గెలుచుకుని వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నిత్యం ప్రజల వెన్నంటే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రతి ఒక్కరి హృదయాలను గెలుచుకున్న నాయకుడు దేగల సైదయ్య అని కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకుడు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ దేగల సైదయ్య ఒక వ్యక్తి కాదని మహాశక్తి అని మనుషులు పుడుతుంటారు... చనిపోతూ ఉంటారు... కానీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయే వారు కొంతమంది మాత్రమే ఉంటారని, వారిలో దేగల సైదయ్య ముందు వరుసలో నిలిచారన్నారు. గ్రామంలో రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ అభివృద్దే లక్ష్యంగా తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. గ్రామ ఎంపీటీసీగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడంతో పాటు సిపిఐ(ఎం), సిఐటియు నాయకునిగా ప్రజలందరిని ఐక్యం చేసి పార్టీని అగ్రభాగాన నిలపడంలో ఆయన చేసిన కృషి స్పూర్తిదాయక మన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే సైదయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంఘం జెండాను రచ్చ నరసింహారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చ నరసహారావు, సిపిఎం కొరట్లగూడెం జోన్ బాధ్యులు పగిడిగత్తుల నాగేశ్వరావు, మందడపు మురళీ కృష్ణ, గ్రామ శాఖ కార్యదర్శి గురజాల వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గాదె వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ గోళ్ళ పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ మాజీ ఉప సర్పంచ్ వాసంశెట్టి నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ దేగల మమత, దేగల సైదయ్య అనుచరుడు స్నేహితుడు షేక్ ఖాదర్ బాబు, మంకెనపల్లి నరసింహారావు, మంకెనపల్లి ధన కోటి, గుండా శ్రీనివాసరావు, సిరికొండ నాగబ్రహ్మం, వెంకట్రావమ్మ, ఊటుకూరి కుటుంబరావు, మీసాల విజయ్, పగిడిగత్తుల వెంకటేశ్వర్లు, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు, గురజాల ఉపేందర్ రావ్, దేగల హరిప్రసాద్, శ్రీను, సైదయ్య కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయులు అంబేద్కర్ : చల్ల నరసింహారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక మరియు ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని, సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశ నిర్మాణంలో ఆయన పాత్ర అద్వితీయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. జిల్లెల్ గూడ, అంబేద్కర్ నగర్, కమలానగర్, బాలాపూర్, బడంగ్పేట్ లో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో చల్లా నర్సింహా రెడ్డి పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ అపారమైన మేధస్సు, కుల నిర్మూలన పోరాటం, దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఎంతో చేసిన కృషి చేశారాని, అంటరానితనాన్ని రూపుమాపి, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి, భారతదేశ ప్రగతికి బాటలు వేశారని వారి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్లు కవితా బాల్ రెడ్డి గారు, బైగల్ల బాలమణి గారు, శ్రీశైలం గారు, కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్ కుమార్ గారు, వెంకటేష్ గౌడ్ గారు, సిద్దాల దశరథ్ గారు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీను గారు, శేఖర్ రెడ్డి, పరుశురాం, సైదులు, ఓంకార్, యాదయ్య, బొబ్బిలి కిరణ్, సూరిబాబు, బిక్షపతి, లక్ష్మణ్, పోతురాజు, బాలకృష్ణ, రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలే అభివృద్ధికి మార్గం

**కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 14: (క్రైమ్ మిర్రర్) :** సమానత్వ సమాజ నిర్మాణం, దేశాభివృద్ధి కోసం డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, బి.సి. సంఘాల నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, విద్య ప్రాధాన్యతపై ఆయన చూపిన దిశానిర్దేశం నేటికీ ఆదర్శమని తెలిపారు. డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడు తూ అంబేద్కర్ విశ్వ మానవతావాది అని, కార్మికులకు 8 గంటల పని విధానం, ఓటు హక్కు వంటి కీలక సంస్కరణలకు ఆయన కృషి చేశారని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంబేద్కర్ జీవితంపై పాటలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు. మరోవైపు మంచిర్యాల శాసనసభ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మేయర్ దర్ని మధుకర్ తదితరులు కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, బి.సి. సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుద్దాం..

**నేలకొండపల్లి ఎస్సై సంతోష్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో మనమందరం నడుద్దామని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని విభిన్నమైన కులాలు, మతాలు సంస్కృతులు ఒక్క మన భారతదేశంలోనే ఉన్నాయని అన్నింటి యొక్క అస్తిత్వాన్ని కాపాడే విధంగా దృఢమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించి మనకు అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా దేశంలో కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పార్లమెంటు ద్వారా రాజ్యాంగంలో మార్పులు చేసుకునే వెసులుబాటు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇప్పటికే 103 సార్లు పార్లమెంటు ద్వారా రాజ్యాంగాన్ని సవరించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జాతీయ కార్యదర్శి వంగూరి ఆనందరావు మాదిగ, బీసీ సంఘం నాయకులు కాసాని నాగేశ్వరావు, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంఆర్పిఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడికత్తుల ఈదయ్య మాదిగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, పసుపులేటి ఉపేందర్, బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు, కాశబోయిన అయోధ్య, బిజెపి రైతు సంఘం జిల్లా నాయకులు చావ కిరణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోళ్ల సురేష్ మాదిగ, తోళ్ళ వెంకన్న మాదిగ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా నాయకులు బట్టపోతుల ప్రకాశం, సర్పంచ్ భూక్య సుధాకర్, చెరువు నరసింహారావు, చెరుకుపల్లి రాజేష్ మాదిగ, గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ, రాయబారపు గురవయ్య, కోడి రెక్కల వినోద్, సోడిపొంగు ప్రశాంత్, వడ్లమూడి హనుమంతరావు మాదిగ, వడ్లమూడి ప్రసాద్ మాదిగ, మాదాసు ఆనంద్ మాదిగ, పగిడికత్తుల జస్వంత్, గుండెపొంగు క్రాంతి, రమేష్, రాంబాబు, పగిడికత్తుల వినయ్, బొనిగల భార్గవ్, పగిడికత్తుల సాలయ్య, నవిలే శ్రీను, బొడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# సిద్ధిక్‌నగర్‌లో 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ కార్యక్రమం...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో 'అరైవ్ అలైవ్' పేరుతో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ హనుమంతరావు, డీఐ విజయ్, ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ కుమార్, ఎస్సైలు రాంబాబు, రాములు, వెంకట రమణ, టీవీ రావు, జీవేందర్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించడం, లేన్ క్రమశిక్షణ, పాదచారుల భద్రత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు విన్నవించిన ట్రాఫిక్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు

# భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**పలు కార్యక్రమాలలో పాల్గొని నివాళులర్పించిన పవన్ కుమార్**



**ఎల్బీనగర్ ఏప్రిల్ 14 క్రైం మిర్రర్ ప్రతినిధి:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కొత్తపేట డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఘనంగా జయంతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరయ్యారు. అలాగే రాజీవ్ గాంధీ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి బిజెపి ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మేడ్చల్ జిల్లా ప్రభారీ సామ రంగారెడ్డి కూడా పాల్గొనీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అని సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని అన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి. విద్యే మనకు శక్తిని ఇస్తుంది అని ఆయన చెప్పిన మాటలను మనం జీవితంలో అమలు చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు బిజెపి నాయకులు కొత్త తిరుమల, నాయకోటి ప్రదీప్ కుమార్, శరణ్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి





**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 14(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 14, క్రైమ్ మిర్రర్ :** డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వద్ద, భువనగిరి పట్టణములో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ వాణి,వైస్ చైర్మన్ మంజుల, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు ,ప్రజా ప్రతినిధులు, యస్ .సి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు




అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ... మహనీయుని జయంతిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా జరుపుతున్నందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.అంబేద్కర్ చిన్నప్పటి నుంచే అనేక సామాజిక వివక్షలు, కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, విద్యపై ఆసక్తిని కోల్పోకుండా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు .విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని గొప్ప మహానుభావుడని అన్నారు.దళితులు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు. అనంతరం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా, విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ..బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి అంబేద్కర్ బాటలో మనమందరం ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సంఘ నాయకులు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# బిసి ఎస్సి ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** బిసి ఎస్సి ఎస్టి ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెడ్పీ సెంటర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీతో వెళ్లి అంబేద్కర్ కి పూలమాలల తో అలంకరించి ఘనమైన నివాళులర్పించి . ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బిసి , ఎస్సీ ఎస్టీ ఆర్ఎం బహుజనులకు రాజ్యాధికారమే ప్రధాన లక్ష్యంగా అంబేద్కర్ పూలే ఆశయాలను సాధించడానికి బహుజనులంతా ఐక్యంగా ఉండాలని 90 శాతం ప్రజలకు 90 శాతం రిజర్వేషన్లను అన్ని రంగాల్లో ఇప్పుడున్న పాలకులు అమలు చేయాలని వెంటనే బీసీలకు 50 శాతం ఎస్సీలకు 20 శాతం ఎస్టీలకు 10 శాతంమత మైనార్టీలకు 10% చొప్పున రిజర్వేషన్లు పెంచి సమ సమాజానికి నాంది పలకాలని అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లులో అణగారిన వర్గాల మహిళలకు సబ్కోట అమలు చేసే విధంగా బిల్లు తీసుకురావాలని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 50 శాతం బి ఫార్మ్స్ ఇచ్చి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విద్యా వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని డిమాండ్




చేశారు . బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా నాయకులు ఖమ్మం గర్జన మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని బిసి సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు బద్రు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం పూలే అంబేద్కర్ బాటలో నడవాలని ఐక్యమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు . ముదిరాజ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీ బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా ఉద్యమాల కొనసాగించి బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపించాలని అన్ని పార్టీలో ఉన్నా బిసి నాయకులకు అధ్యక్ష పదవులు ఇచ్చి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ కో కన్వీనర్ కటకం వెంకటలక్ష్మి , మహాత్మ సావిత్రిబాయి పూలే సాధన సమితి సమితి మహిళా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయ్ , మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాలరావు గౌడ్ , జిల్లా నాయకులు అనేక నాగేశ్వరావు యాదవ్ , జిల్లా నాయకులు నల్ల శేషయ్య ముదిరాజ్ , వడ్డెర సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు , బీసీ ఎస్సీ ఎస్టీ యువజన నాయకులు నరేష్ ముదిరాజ్ , కర్నే రామారావు , కిరణ్ ముదిరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు .

# చిట్యాల మండలం పలు గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పెద్ద కాపర్తి లో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం,ఆరెగూడెం లో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, చిన్నకాపర్తిలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, వెలిమినేడులో సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి,గుండ్రాంపల్లి లో సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న,వెంబాయి లో సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న,బోయగుబ్బలో సర్పంచ్ రేగుల గడ్డ స్వామిలు బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ఆవిర్భావం జరిగిందని,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కుల రహిత సమాజం విద్య ఆవశ్యకతపై బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతిన బూని సమాజంలో అందరూ సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఉప సర్పంచ్ లు ఓర్సు సైదులు,ఉప సర్పంచ్ ఆకుల కృష్ణ,ఉపసర్పంచ్ బొమ్మగోని లింగస్వామి,పంచాయతీ సెక్రటరీలు శ్రీధర్ రెడ్డి, శారద, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో::** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఆ సంఘం అధ్యక్షురాలు పి ఆర్ దేవి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళులర్పించారు . అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత సమానత్వానికి ప్రతీకంగా నిలిచారు . ఆయన జీవితమంతా పేదల బలహీన వర్గాల అభ్యున్నత కోసం అంకితం చేశారు . అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు . భారత రాజ్యాంగం ద్వారా మహిళలకు సమాజంలో గౌరవాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకురాలు భూక్యమణి , సిహెచ్ సత్యవతి , తిప్పర్తి రమ్య , చాట్ల సునీత , కటకం వెంకటలక్ష్మి , ఇనపనురి నాగలక్ష్మి , వరద లలిత , మండల భవాని , నాగటి రమాదేవి , కోటేశ్వరి , భవాని , నాగటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు .

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో పరమపూజ్య బాబాసాహెబ్ డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అందరికీ తెలిసిన డా. బి. ఆర్. అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త కూడా. 1923లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో డాక్టరేట్ కోసం ఆయన రాసిన 'ది ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ' పుస్తకం ఐఎన్ డి బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి దోహదపడింది. దేశంలో ఆర్ బి.ఐ ఏర్పాటుకూ సహకరించింది. ఈస్ట్ ఇండియా కంపెనీ ఆర్థిక దోపిడీ, భారతీయులను ఆర్థిక బానిసలుగా మార్చిన తీరును తన పరిశోధనలతో ప్రపంచానికి చాటారు. ఇవాళ ఆ మహనీయుడి జయంతి. గొప్ప ఆర్థికవేత్త అంబేద్కర్ అని బీఎస్పీ మాజీ జిల్లా కార్యదర్శి సూరేపల్లి మనోహర్ కొనియాడారు.

**అంబేద్కర్ బాటలో యువత నడవాలి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి ప్రధాన పొట్టి శ్రీరాములు సెంటర్ లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత అంబేద్కర్ బాటలో



పయనించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నేలకొండపల్లి మండల ఇంచార్జి ఉడుం నర్సింహారావు, బీఎస్పీ పైనంపల్లి గ్రామ అధ్యక్షుడు కుక్కల కనకరావు, సిపిఎం సీనియర్ నాయకులు ఊటుకూరి రామారావు, రామిరెడ్డి, పగిడి కత్తుల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు గూడవర్తి నాగేశ్వరరావు, చంద్రయ్య, రిహాబిలిటేషన్ ఆఫ్ గౌతమ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్, పలు రాజకీయ పార్టీల నేతలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

**అగ్నిప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరం**

**ముందస్తు చర్యలతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు**

**డీసీఎల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యన్. శ్రీనివాసరాజు**

**క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్ (పాలకీడు):** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం,భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యన్. శ్రీనివాసరాజు ,సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి శ పి.యస్.రావ్ లు సంయుక్తంగా కార్మికులు అందరితో కలిసి సంయుక్తంగా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యన్. శ్రీనివాసరాజు మాట్లాడుతూ 2026 సంవత్సరపు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల నినాదం అయిన సురక్షితమైన పాఠశాల సురక్షితమైన వైద్యశాల, అగ్ని ప్రమాదాల భద్రతపై అవగాహన గల సమాజం, ఇవన్నీ సమిష్టిగా అగ్ని ప్రమాదాలను నిలువరించే ముందస్తు చర్యలు అనే నినాదం గురించి వివరిస్తూ ముఖ్యంగా పాఠశాల లందు, ఆసుపత్రుల యందు అగ్నిప్రమాదాలను నిరోధించే పరికరాల ఏర్పాటుచేసి నిరంతరం వాటిని పర్యవేక్షించాలని అగ్నిప్రమాదాల గురించి టీచర్లకు, విధ్యార్థులకు, హాస్పిటల్స్ సిబ్బందికి, ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కలిగించి భాధ్యత కలిగిన పౌరులుగా మలచాలని తెలియచేసారు. అదే విధంగా నిత్య జీవితంలో అన్నీ చోట్ల మనం వాడే విద్యుత్ పరికరాల విషయం లోనే కాకుండా మన పరిసరాలలో ఉపయోగంలోలేని కలప, నూనెలు, చెత్త లాంటి వాటిని తొలగించి శుబ్రపర్చాలని తెలియచేస్తూ, ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలు ఏర్పడే పరిస్థితుల గురించి అవగాహన కలిగి తాము జాగ్రత్తగా ఉండటమే కాక తమ తోటి వారిని కూడా జాగ్రత్తగా ఉంచాలని తెలియచేసారు. ఈ సంధర్భంగా సంస్థ సేఫ్టీ కన్వీనర్ మనోహర్ గౌడ్ సెక్యూరిటీ వారితో కలిసి అగ్ని మాపక పరికరాల గురించి , వాటిని ఉపయోగించే విధానాలపై అందరికీ క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ప్రమాదాలు జరుగాకుండా పని ప్రదేశాలలో భద్రతా చర్యలు తీసుకున్న వారికి బహుమతులు ప్రదానం చేశారు.

# కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా బచ్చలకూరి నాగరాజు నియామకం

**టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా అందజేత**

**పలువురు కాంగ్రెస్ శ్రేణుల హర్షం**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలంలోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి నాగరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లోక్ సభ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్, మట్ట రాగామయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మాజీ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో నియామక పత్రాన్ని నాగరాజు అందుకున్నారు. ఈ సందర్భంగా బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, మంత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతలకు అనుగుణంగా రానున్న కాలంలో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. బచ్చలకూరి నాగరాజుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా పదవి రావడంపై పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# అంబేద్కర్ పుట్టకపోతే నేను లేను.. ఈ దేశ సూర్య కాంతి అతనే

### మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

### పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** దామాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ ఖానాపురం సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి ర్యాలీ కొనసాగించటం జరిగినది . ఈ సందర్భంగా జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ అనే మహనీయుడు పుట్టకపోయి ఉంటే నేను మీ ముందు ఉండేవాడినే కాదు. మొట్ట మొదటిసారిగా చదువుని జాతీయం కావాలని చదువు అందరికీ ఉండాలని భావించి ఉద్యమించి రాజ్యాంగంలో పొందుపరచబట్టే నేను న్యాయమూర్తి అయ్యానని అందుకు ఆయనకు నేను రుణపడి ఉన్నాను.నేను మాత్రమే కాదు ఈ దేశమే రుణపడి ఉంది . ఈ దేశమే కాదు ఈ విశ్వం కూడా రుణపడి ఉంది ఎందుకు ఈ విశ్వం రుణపడి ఉందంటే అతను మరణిస్తూ ఈ సమాజానికి అత్యంత విలువైన సిద్ధాంతాన్ని బోధించి మరణించాడు ఆ సిద్ధాంతమే బౌద్ధ సిద్ధాంతం బౌద్ధ సిద్ధాంతం అంటే అది అహింసా సిద్ధాంతం అది ప్రేమ కరుణ దయ జాలి కలిగి ఉండే సిద్ధాంతం . ఈ బౌద్ధ సిద్ధాంతం ఈ దేశంలో వ్యాప్తి చెందడం వల్ల మానవత్వం వికసించి సమ సమాజంగా బ్రతక కలుగుతుంది అని మనకు బౌద్ధాన్ని ఇచ్చి వెళ్లిన వాడు అంబేద్కర్ అంత మాత్రమే కాదు ఈ దేశంలో సమ సమాజం సిద్ధించాలి అంటే ఏ కులం ఆధారంగా ఈ సమాజంలో అసమానతలు ఏర్పడ్డాయో ఆ అసమానతలు కలిగిన వర్గాలు ఈ దేశ సింహాసనం చేతికించుకున్న రోజే సమ సమాజం సిద్ధిస్తుందని రాజులు కమ్మని చెప్పినవారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కనుక ఆయన గారి ఆశయాన్ని సాధించడం మనం బాధ్యతగా తీసుకొని ప్రజాప్రతినిధులుగా అయ్యే సమసమాజానే నిర్మిద్దాం అని కొనియాడారు . మరో వక్త తెలంగాణ విట్టల్ మాట్లాడుతూ జ్ఞానముతో బుద్ధితో అహింసా సిద్ధాంతం తో మాత్రమే ఈ సమాజంలో ఉన్న అసమాన తలపై పోరాటం చేయవచ్చు అని చూపించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాస్తంత చదువుకొని ఉద్యోగాన్ని పొంది జీవితాన్ని కొనసాగిస్తే అంబేద్కర్ ఆశయం కాదని అణగారి నా కులాలకు రాజ్యాధికారాన్ని సాధించుకొని ఆత్మగౌరవం పొందిన రోజే అంబేద్కర్ ఆశయమని... పాలించే రాజులం అవటమే అంబేద్కర్ వారసులా నిజమైన పోరాట సిద్ధాంతమని అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పోడకంటి రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ పుట్టకపోయి ఉంటే దళిత బహుజన జాతుల బతుకులు బురదలో బొర్లే పందుల కంటే హీనంగా ఉండే అని అన్నారు . ఇంతటి హక్కులను కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఒక దేవుడిగా కొలవటం కాదు అతని ఆశయాన్ని భుజస్కంధాల మీద వేసుకొని పని చేసే అంబేద్కర్ ఆర్మీ అవసరమని ముఖ్యంగా ఈ ఖమ్మం ప్రాంతంలో దోపిడీ కులాలను రాజ్యాధికారం నుంచి కూల్చి అణగారిన కులాల రాజ్యం తేవటమే అంబేద్కర్ ఆశయమని అన్నారు . అడ్వకేట్ వంజాకుల లక్ష్మీనారాయణ ఈ చిన్న జీవితం అంబేద్కర్ ఆశయం కోసమే గడుపుతానని అన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ జక్కుల రాజేష్ ,చేపల నరేష్ ,అర్చన,విజయ తదిరులు పాల్గొన్నారు .

# తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలోని మంగళవారం తిరుమలాయపాలెం, పిండిప్రోలు కొక్కిరేణి, ఎర్రగడ్డ, , దమ్మాయిగూడెం, బీరోలు, ఏలువారిగూడెం,బచ్చోడు, జూపెడ, కాకరవాయి, సుబ్లేడు, హుందాపురం,పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం,జల్లేపల్లి, హైదర్ సాయి పేట రఘునాధపాలెం ఆయా గ్రామాల్లో సిపిఎం కెవిపిఎస్ ఎమ్మార్పీఎస్ బీఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ టిడిపి,బీఎస్పి వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వమని పేర్కొన్నారు పాల్గొన్న నాయకులు, అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని తెలిపారు సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



పిలుపునిచ్చారు గ్రామాల వారీగా యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు మహిళలు, వృద్ధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.ఎర్రగడ్డ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో కొమ్ము రమేష్ జానపద కళాబృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనేక చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు కార్యక్రమాలు శాంతియుతంగా, ఉత్సాహభరితంగా కొనసాగాయి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ అంబేద్కర్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు జమ్మి జైపాల్ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ తుమాటి హాజరయ్యా నూక తోటి సాల్మన్ రాజ్ కొప్పుల రాజేష్ గ్రామ సర్పంచి ధరావత్ సుజాత ఉపసర్పంచ్ బుర్ర



వాసు మాజీ ఎంపిటిసి గొల్ల లింగయ్య వార్డు సభ్యులు ఉండేటి ధర్మరాజు లింగంపల్లి సురేష్ వార నాగరాజు నేలమరి రాము కోలిచలం కవిత కోటయ్య 108 సిబ్బంది.సుబ్లేడు గ్రామ సర్పంచ్ సంఘ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి, కాకరవాయి సర్పంచ్ గూడూరు ఉపేందర్ ,జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, బీరోలు సర్పంచ్ గుమ్మడి దేవభిక్షం, ఎర్రగడ్డ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నిరన్ కుమార్,పిండిప్రోలు సర్పంచ్ కామల్ల సువార్త వీరభద్రం, వెద్దుళ్ల చెరువు సర్పంచ్ అరేంపల వినోద, మండల కార్యదర్శి వేగినాటి మంగతాయారు, లంజపల్లి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్, కొమ్ము నాగేశ్వరరావు,తిప్పారెడ్డిగూడెం గ్రామస్తులు కోడి లింగయ్య బీఎస్పీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ వెన్నెబోయిన రమేష్ కొమ్ము పూలే తదితరులు పాల్గొన్నారు,

# చౌటుప్పల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### సబండ వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్....

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు...

### చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 14,క్రైమ్ మిర్రర్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం, సమానత్వం హక్కులను కల్పించిన గొప్ప సంఘసంస్కర్త, రాజ్యాంగ రూపకల్పన, మహిళా సాధికారత, కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ దళితులు, అణగారిన వర్గాల విముక్తికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . తనంతరం చైర్మన్ చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరంను ప్రారంభించారు . ఈ రకదాన శిబిరంలో 40 మంది స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలను కొనిఆడారు. యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అంబేద్కర్ దళితులకే కాకుండా అన్ని వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని తెలిపారు. భారతదేశం అనే మహ వృక్షాన్ని ఏకతాటిపై ఉంచే శక్తి మన రాజ్యాంగానికి



ఉందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు హక్కుల పంచిన సమసమాజ స్వాప్నికుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీఐ జి మన్మధ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, సీనియర్ నాయకులు కొరగొని లింగస్వామి,బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య,ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి,బోయ రామచంద్రం, ఆరుట్ల నర్సింహా, బోదుల రామచంద్రం, పురు శంకర్, ఉదరి నరేష్, పురు నరేష్,బోడుల స్వామి, బోడుల శ్యామ్,బోడుల గణేష్,ఆరుట్ల రాజు,సాయి జీవన్, శశికిరణ్, విగ్నేష్,రాకేష్, వంశీ, మహిపాల్, బబ్లు ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాము,చింతల సాయిలు, పస్తం గంగ రాములు, ఉదరి నరసింహ, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నాగేష్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎగుమతులు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వట్టిమర్తి గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన పరిశీలించి మాట్లాడారు.రైస్ మిల్లు యజమానుల బకాయిలు ప్రభుత్వం చెల్లించని కారణంగా ధాన్యం కొనుగోలు స్తంభించి, రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ యంత్రాంగం మధ్య, రైస్ మిల్లు యజమానుల మధ్య రైతులు నలిగిపోతున్నారని చెప్పారు.ప్రభుత్వం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కాంటాలు వేయటం లేదని,ఈ విషయం లో సమస్యల పరిష్కారానికి సంబంధింత ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బూరుగు విజయ్ కుమార్, నర్రా బిక్షం రెడ్డి,కొంపెల్లి రమేష్, బెల్లపు హరిబాబు, బొడ్డు బాబురావు,సిరిపంగి యాదయ్య, బూరుగు శ్రీను, గోపికృష్ణ, అజయ్ కుమార్,కొంపెల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.




# శంకర్ పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ నాలెడ్జ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య , శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ , సాత ప్రవీణ్ కుమార్,హాజరయ్యారు. అన్ని గ్రామాలలో ఉన్నటువంటి యూత్ ని అప్రమత్తం చేసి భారత రాజ్యాంగాన్ని మహనీయుల భావజాలాన్ని ప్రతి గ్రామం చేర్చడం కోసం ప్రతి ఇంటికి బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని చేర్చడం , ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో చెమట చుక్కలతో బాబాసాహెబ్ జయంతికి గణ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్, మార్కెట్ చైర్మన్ గోపాల్ రెడ్డి,యువ శౌర్య సేన అధ్యక్షులు రవీందర్ లంటు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ పి.గంగాధర్, జాయింట్ సెక్రెటరీ ఉష,ఎగ్జిక్యూటివ్ నెంబర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ అనంతరము మహనీయుల విగ్రహాల వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.తదనంతరం అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడటంతోపాటు అందరి సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజానికి సమానత్వాన్ని ప్రసాధించిన గొప్పవ్యక్తి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు,కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్,కుక్కల మోహన్,బొబ్బలి సందీప రాంరెడ్డి,కోనేటి ఎల్లయ్య,దేశపాక లతా రాజేష్,జెరిపోతుల సత్యనారాయణ షబానా అజీమ్,నిమ్మనగోటి శ్రీను నాయకులు ఎస్కే ఇబ్రహీం, లింగస్వామి,కళ్లెం నరసింహ, సల్ల రాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ జయ కుమార్ పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పనుల ప్రగతిని ఆయన సమీక్షించి,కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ఉపాధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పనులు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కూలీలకు సరైన వేతనాలు సమయానికి అందేలా చూడాలని తెలిపారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యిమ్మడి జయ కుమార్ మాట్లాడుతూ పేదల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పనుల్లో ఎలాంటి లోపాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు. ఎండల దృష్ట్యా పనులను తొందరగా ముగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠికలు చదవాలి

## అందరికి రాజ్యాంగం పై అవగాహన కల్పించాలి

## అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** గ్రామ గ్రామాన రాజ్యాంగ పీఠికలు చదవాలని, అందరికి రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని, అదే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా సోమవారం సాయంత్రం రఘునాథ పాలెం మండలంలోని పువ్వాడ ఉదయ్ నగర్ లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే, అంబేద్కర్ జయంతి మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తొలుత గుండె సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ గోపీనాధ్ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను గ్రామగ్రామాన తీసుకెళ్లి, ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని సూచించారు. అదే అంబేద్కర్ కు మనం సమర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యత వహించి ప్లే బ్యాక్ సొసైటీ ద్వారా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచిస్తూ అందరికి రాజ్యాంగంపై అవగాహన కలిగించే విధంగా పాటుపడాలని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగం మన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రచించడం మూలాన నేడు మనం రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో మహిళా సాధికారత కూడా సాధ్యమని తెలిపారు. వచ్చే ఎన్నికలలో డీ లిమిటేషన్ ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో రానుందని ఈ సందర్భంగా మనం మన వాటా కోసం సంఘటిత ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. న్యాయవాది షేక్.నజీమా మాట్లాడుతూ.. రాజ్యాంగ పీఠికలు చదవడంతోపాటు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ అంబేద్కర్ కలలు కన్న ప్రజా స్వామ్య వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిస్తూ.., అదే అంబేద్కర్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితితొలుత జిల్లా కార్యదర్శి స్పందన ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేసి గ్రామంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితీ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్, జేఏసీ నాయకులు దాసరి శ్రీను, అఖిల్,వీరన్న, నాగరాజు, శ్రీనివాస్, బత్తుల సుభద్ర, నల్ల నాగమణి, వినోద,సైదమ్మ, రంగమ్మ, వెన్నెల, స్వాతి, అరుణమ్మ, తిరుపతమ్మ, రాజా,లోకేష్,విజయ, మనోజ్,లక్ష్మీ, శ్రీనివాస్, స్పందన, జ్యోతి, సరోజిని, ఉషా,కోమల, బిందు, లతాదేవీ, జాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక దార్శనికుడు డా.అంబేద్కర్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారతదేశ సామాజిక దార్శనికుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులుగా నిలిచారని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సీహెచ్.శ్రీనివాస్ అన్నారు.మంగళవారం బాబా సాహెబ్ 135 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కో ఆర్డినేటర్ డా.బి.వీరన్న, పి.డి.డా.బి.వెంకన్న ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.పిచ్చయ్య,వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల పక్షపాతి మాధవరం నర్సింహా రావు

### కాంగ్రెస్ సర్కార్ 420 హామీలపై గర్జన!



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** అధికార దాహంతో సాధ్యం కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఆటో డ్రైవర్ల పొట్ట కొడుతూ వారిని నట్టేట ముంచిందని, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు, మాధవరం నర్సింహా రావు నిప్పులు చెరిగారు. ఎన్నికల వేళ ఆటో కార్మికులకు ఏడాదికి 12 వేల రూపాయల, ఆర్థిక సాయం అందిస్తామని ఆశ చూపి, గెలిచిన తర్వాత ఆ హామీని అటకెక్కించిన కాంగ్రెస్ తీరుపై, ఆయన సమరశంఖం పూరించారు. బిఎన్ రెడ్డి నగర్ చౌరస్తాలో, ఆటో డ్రైవర్లకు మద్దతుగా నిర్వహించిన, ఆటో దీక్షలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ, కార్మికుల గొంతుకగా నిలిచారు. 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను వంచించిన రాబందుల కాంగ్రెస్ పాలనలో, సామాన్యుడి బతుకు భారమైందని, తక్షణమే ఆటో కార్మికులకు రావాల్సిన 12 వేల రూపాయల బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా, వెనుకాడబోమని స్పష్టం చేసిన మాధవరం నర్సింహా రావుకు,ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు నర్రా ప్రశాంత్ రెడ్డి, గౌరిగే ప్రదీప్ కుమార్, ఉజ్జిని హనిష్ రావు, కవేటి రమేష్, నవీన్ కుమార్, నాగార్జున గౌడ్, శ్రీకాంత్, ఆదిత్య రెడ్డి, శివ, వంశీ, మల్లికార్జున్, వినయ్, సంతోష్ తదితరులు పాల్గొని, మాధవరం నర్సింహా రావు నాయకత్వంలో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

## సుబ్బారెడ్డి గూడెంలో అంబేద్కర్ జయంతి ఘనంగా



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామంలో ఆయన విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంద సైదులు, గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, ఇంద్రపెల్లి గురవయ్య, రెడపంగ సతీష్ మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహోనుభావుడని తెలిపారు. సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలతో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి బీసం వెంకన్న, కళాకారుడు కందుల పెద్ద సైదులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, మంద లలిత, సురోజు ఉపేంద్ర చారి, రామంజి సాగర్, కూరాకుల నాగరాజు, కూరాకుల వెంకన్న, రామంజి సుమన్, మచ్చ నాగరాజు, రామంజి హుస్సేన్, మంద సంగీతరావు, రెడపంగ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



### దళితులే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలన్న అంబేద్కర్ కలలను నిజం చేద్దాం

### అంబేద్కర్ ఆశయ సాదనే మన లక్ష్యం కావాలి

### అంబేద్కర్ 135 వ జయంతి సభలో పలువురి వ్యాఖ్య

### నేరేడుచర్ల వీధుల్లో హోరెత్తిన అంబేద్కర్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్(నేరేడుచర్ల)**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఎవరైతే సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉంటారో వారే దళితులని దళితులే రాజ్యాధికారాన్ని చేపట్టాలన్న అంబేద్కర్ మహాశయుని కలలను నిజం చేసేందుకు అందరూ కంకణ బద్ధులు కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అంబేద్కర్ మహాశయుని పుణ్యమే అని ఆయన రాసిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రిజర్వేషన్లు అనేది అంబేద్కర్ కల్పించినవేనని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించింది కూడా అంబేద్కర్ అనే విషయాన్ని అందరూ గుర్తించాలని రిజర్వేషన్ అనేది విద్య కొరకు ఉద్యోగుల కొరకు రాజకీయాల కొరకు అయితే రాజకీయాలకు మాత్రమే పరిమితి ఉంటుందని విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లకు పరిమితి లేదని వారు అన్నారు. సభకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందించడమే ఆయనకు ఇచ్చే అసలైన గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురిగి సైదులు, ఎస్సై రవీందర్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనా యుడు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ,కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి ,ఎస్ కె హుస్సేన్ ,ఎస్ కే ఖలీల్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర రావు, జనసేన జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు, పెరుమాళ్ల సతీష్, పల్లెపంగ నాగరాజు ,రామ్ ,సైదులు ,జింకల భాస్కర్ చిలక రాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్ , బాల వెంకటేశ్వర్లు , అవిరేండ్ల నాగేందర్, దిర్శంచర్ల సర్పంచ్ బుర్రి శ్రీనివాస్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా... చెర్కూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, ఆమనగలు కౌన్సిలర్ పాపిశెట్టి రాము హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి అనంతరం గ్రామస్తులు నాయకులు యువకులు సమక్షంలో జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఉచిత వైద్యం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అందరివాడు, భారత రాజ్యాంగ రచించిన గొప్ప మేధావి. అలాంటి మహానుభావుడు జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, గ్రామపంచాయతీ పాలకమండలి, యువ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరైన దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మీ సుజాత ఫంక్షన్ హాల్ నందు కనుకుంట్ల సుశీలమ్మ పెద్దకర్మ సందర్భంగా వారి సంతాప సభ లో పాల్గొని వారి చిత్రపటానికి ఘనమైన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.

## రాంపూర్ (కలన్) గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ గుంట అనిత–హన్మాన్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సామాజిక మార్పు కోసం అంబేద్కర్ చేసిన కృషిని,చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భం గా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మందడి శ్రీధర్ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ భాస్కర్,పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు హరిజన్ రాజు,ఉపాధ్యక్షులు దండెం పండరి,సంఘం సభ్యులు గ్యార అంజి,గ్యాంగ్ లచ్చయ్య,హనుమాన్లు,డ్రైవర్ సాయిలు,అంబయ్య,మోహన్,గ్రామ యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లె నా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని గ్రామాలలో మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయాల్లో పంచాయతీ కార్యాలయాల్లో తో పాటు వివిధ ప్రజా సంఘాలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీలు, సభలు నిర్వహించి ఆయన ఆశయాలను ప్రజలకు తెలియజేశారు.యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో గ్రామాల్లో అవగాహన కల్పించారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యత వంటి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి ఆయన చూపిన మార్గం ఆదర్శమని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన జయంతి వేడుకల్లో తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎస్ఐ నాగరాజు,ఏపివో శ్రీరాములు, తుంగతుర్తి ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్, సర్పంచులు కాసా నరేందర్ యాదవ్, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, పాండవుల లింగయ్య, గాడుదుల లింగరాజు, రామ సహాయం మమత అనుపు రెడ్డి, ఇమ్మడి జయకుమార్, గుగులోతు కృష్ణా నాయక్, లవుడ్య జ్యోతి సుధాకర్, అంజపల్లి నరసమ్మ, గుగులోత్ కోటేష్, మాదాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.